# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 8, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## పారిశుద్ధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి

# గంజాయి మత్తులో యువత చిత్తు



2 లో..



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** తెలిసి తెలియని వయసులో యువకులు గంజాయి కి అలవాటు పడి, గంజాయి మత్తులో ఏమి చేస్తున్నారో తెలియక జీవితాలను అర్ధాంతరంగా పాడు చేసుకుంటున్నారు. విద్యార్థులు,యువకులు, యుక్త వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం పొంది కన్న తల్లిదండ్రులు మంచి పేరు తెచ్చి ఉన్నత స్థానంలో ఉంటారు అని తల్లిదండ్రులు కలలు కంటూ ఉంటే కొందరు యువత మాత్రం గంజాయి మత్తుకు బానిసై కుటుంబాలను, వారి జీవితాలను రోడ్డుపైకి నెట్టి కేసులపాలై జీవితాలను పాడు చేసుకోవడం తల్లిదండ్రుల గౌరవాన్ని విలువలను దిగజార్చుతున్నారు.కొందరు విద్యార్థులు, యువకులు మత్తుకు బానిసై అఘాయిత్యాలు, దాడులు, ప్రేమ వ్యవహారాలు, తల్లిదండ్రులపై దాడులుచేస్తూ.. కొందరు రోమియో వేషాలువేస్తూ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థినిలను వేధిస్తూ, చోరీలకు పాల్పడుతున్నారు. అంతేకాకుండా ద్విచక్ర వాహనాల్లో త్రిబుల్ రైడింగ్ ఓవర్ స్పీడ్ ..

- విచ్చలవిడిగా గంజాయి క్రయ,విక్రయాలు
- ఇతర జిల్లాల నుండి సరఫరా
- పట్టణాలతో పాటు గ్రామాలకు పాకిన గంజాయి భూతం
- కళాశాల, పాఠశాలల విద్యార్థులే లక్ష్యం
- యువత డబ్బులకై చోరీలు, ఇతరుల పై దాడులు
- మత్తులో డబ్బులకై తల్లిదండ్రులపై దాడులు
- ద్విచక్ర వాహనాలు దొంగతనాలు
- రాత్రిలలో రోడ్ల వెంట అడ్డాలు
- కేసులు నమోదైనా మారని వైనం
- పెడదారి పడుతున్న యువత



2 లో..

# మంత్రి పొన్నం హజరుకాకపోవడంతో.. ప్రోటోకాల్ దారితప్పింది..



### రాములోరి కళ్యాణంలో.. అంత గంపల కొట్లాట..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అపర అయోద్యగా వాసికెక్కిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం జరిగిన సీతరామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయవల్సిందిగా జిల్లా అధికార యంత్రాంగాన్ని, ఆలయ కమిటీ, ఉద్యోగులను, కాంగ్రెస్ పార్టీ నేతలను నెల రోజులుగా ఆదేశించి, పనుల ఏర్పాట్లను దూరం నుండే పరిశీలించిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం నాడు సమయభావం వల్ల అందుబాటులో ఉన్న రాములోరి ఆలయంలో దేవుడి దర్శనం చేసుకుని, ఉత్తరఖండ్ రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సి, బిసిల జాతీయ సదస్సుకు ఆయన వెల్లిపోవడంతో, ఇల్లందకుంట రాములోరి కళ్యాణానికి హజరు కాలేకపోయినట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెల్లడించారు.ఇల్లందకుంట కళ్యాణానికి మంత్రి పొన్నం రాకపోవడంతో, కళ్యాణ మహోత్సవం తంతులో పొన్నం లేకపొవడంతో ప్రోటోకాల్ అంత దారితప్పిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సీతారామ పట్టాభిషేకానికి పట్టువస్త్రాలు సమర్పించిన బండి సంజయ్..



2వ పేజీలో...

### రాములోరికి పట్టాభిషేకం జరిగింది.. రానున్న రోజుల్లో.. తెలంగాణలో బిజెపికి పట్టాభిషేకం జరిగి తీరుతుంది..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కలియుగ వైకుంఠంగా తెలంగాణకే అపరఅయోద్యగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో సోమవారం జరిగిన సీతరామ చంద్రస్వామి పట్టాభిషేక మహోత్సవానికి నాటి త్రేతయుగంలో దైవతమూర్తులు హజరుకాగా, నేడు భారత ప్రభుత్వం తరుపున కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తరుపున కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు తలపై పాగ చుట్టి, వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య పట్టాభిషేక వేదికపై తీసుకువచ్చి, స్వామి వారికి సమర్పించుకున్నారు. అనంతరం ఆలయంలోని సీతరామ చంద్రస్వామి మూలవిరాట్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు.

# గంజాయి మత్తులో యువత చిత్తు

మొదటి పేజీ తరువాయి..

పెద్ద శబ్దాలతో వెళ్లడం, మత్తులో ఇతరులపై దాడులు, ప్రేమ వ్యవహారాలు తదితర కారణలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో విద్యార్థులు, యువత గంజాయి మత్తులో ఆరాచకాలకు పాల్పడుతున్నారు. కొందరు విద్యార్థులు, యువకులు ఎక్కువ గంజాయి తీసుకున్న వారు సైకోలుగా మారి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఇతరులతో ఘర్షణ పడుతూ కేసుల పాలై కుంటుంభ సభ్యులను పోలీస్ స్టేషన్ల చుట్టు తిప్పుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాగా జిల్లాలో పట్టణాలతోపాటు గ్రామాలలో కూడా గంజాయి రవాణా అమ్మకాలు వినియోగం ఎక్కువగానే జరుగుతున్నాయి . మద్యపానం సేవిస్తే ఎక్కువ ఖర్చు కాగా గంజాయి తక్కువ కర్చుతో మత్తు రావడంతోనే యువకులు, విద్యార్థులు గంజాయికి ఎక్కువగా వాడుతున్నారు. కాగా జగిత్యాల జిల్లాకు అదిలాబాదు నుండి నిర్మల్, ఉట్నూర్, ఖనాపూర్, నిజామాబాద్ ,, లక్షేటిపేట, బోధన్, కడెం, చిన్న బెల్లాల నుండ్ బోర్నపల్లి బ్రిడ్జి మీదుగా, తదితర ప్రాంతా నుండి ఎక్కువగా గంజాయి సరఫరా అవుతుంది.. పోలీసులు గట్టిగా పెట్టినప్పటికీ కూడా దొంగ చాటుగా రవాణా చేస్తూ క్రయవిక్రయాలు జరుపుతున్నారు. కాగా ఈ మధ్య కాలంలో మల్లి గంజాయి ఆంధ్ర ప్రాంతం సరఫరా కావడం కరీంనగర్ చేరుకొని అక్కడి నుండి ఇతర ప్రాంతాలకు సరఫరా అవుతున్నట్లు సమాచారం. సరఫరా ఎక్కువ కావడం యువకులు ఎక్కువ అలవాటు పడడంతో పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది. వతరగతి పిల్లల నుండి మొదలు కొని ఇంటర్, డిగ్రీ విద్యార్థుల వరకు అనగా 15 నుండి 25 సంవత్స రాల యువకులు గంజాయి మత్తుకు భానిసై తూగుతున్నారు మత్తులో రాత్రి వేళలో ద్విచక్ర వాహనాలను దొంగి లిం కొంతదూరం తీసకెళ్లడం అక్కడే పడేసి వెల్లడం. కొందరు ఇతర ప్రాంతలకు తరలించి అమ్ముకోవడం జరుగుతున్నాయి .

యువకులు ఉదయం, మధ్యాహ్నం, రా సమయాలలో అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నట్లు ఆప్రాంత కాలని వాసిల పేర్కొంటున్నారు. అంతే కాకుండా టిఆర్ నగర్లో అనేక రకాల వ్యవహారా జరుగుతుంటాయి. ఆప్రాంతలో 24 గంటలు ఎవరో వస్తుంటారు పోతుంటారు జ సంచారం ఎక్కువగా ఉంటుంది. అప్రాంతంలో ఎక్కువగా గంజాయి సేవిం వ్యక్తులు ఉన్నర ని ఈ ప్రాంతంలో ఎక్కువగా ఘర్షణలు జరుగుతున్నాయని ప్రాంతంలో పోలీసుల నిఘ ఎక్కువగా ఉండాలని ఆప్రాంత వాసుల కోరుతున్నారు. అంతే కాకుండా జగిత్యాలలో కొన్ని ప్రాంతాలలో హుక్క నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఊరు బయట చెట్ల పొదలలో యువకులు హుక్కా వినియోగిస్తున్నట్లు సమాచారం అంతే కాకుండా కొంత కాలం నుండి గ్రామీ ప్రాంతాలలో కూడ యువత గంజాయి ఎక్కువ సేవిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, జగిత్యాల రూరల్, సారంగాపూర్, బీరపూర్, ధర్మపురి, మల్యా గొలపల్లి, ఇబ్రహింపట్నం, వెల్కటూర్, కథలాపూర్, రాయికల్, కొడిమ్యా మల్లాపూర్ మెడిపల్లి తదితర జిల్లాలోని అన్ని మండలాల గంజాయి క్రం విక్రయాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. మార్చి నెలలో జగిత్యాల ప్రాంతం అంతర్గం టి ఆర్ నగర్ తాటి పెల్లి పోలాసా కండ్లపల్లి తదితర ప్రాంతాలలో గంజాయి సేవిస్తూ యువకులు దొరకడం వారితో పాటు గంజాయి లభ్యం కావడం యువకులపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. పలు గ్రామాలలో, మండలాల్లో జోరుగా గంజాయి సరఫ అవుతుండగా యువత దానికి భానిస అవుతున్నారు. యువత గంజాయితో పాట మెడికల్ షాపులలో దొరికే వైట్నర్ దగ్గు సిరప్ప తాగుతున్నారు. మొదు విద్యుర్థులకు ఉచితంగా త్రాగించి అలవాటు చేస్తారు.

అంతే కాకుండా ఉదయ నుండి యువకులు గంజాయి సేవించి ఉండడంతో రోడ్డు పై వెల్తుచున్న వారి ప అసభ్యకరంగా ప్రవర్తించడం, ఘర్షనలకు దిగడం జరుగుతుంది. ఎక్కువ శాత జిల్లాలో ని గోదావరి ప్రాంతం అనగా మెట్పల్లి, మల్లాపూర్ రాయికల్, ఇబ్రహింపట్నం, ధర్మపురి ప్రాంతాలనుండి ఎక్కువ సరపర అవుతున్న సమాచారం. గ్రామీణ ప్రాంతాలలో మామిడి తోటలలో విక్రయాలు జరుగుతున్నం సమాచారం. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మెరు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు గంజాయి తదితర మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలు, కళాబృందాలచే నిర్వహిస్తున్నారు. కొంతవరకు విద్యార్థులలో మార్పు వచ్చిన ఇంక పూర్తి స్థాయిలో మార్పు వచ్చేల కృ చేయాలని పలువురు కోరుతున్నారు. గంజాయి క్రయ విక్రయాలపై నిఘ వ్యవస్థ, ఎందుకు పసి కట్టలేక పోతుందని పలువురు విమర్శిస్తున్నారు. పోలీసులు గంజాయి రవాణా క్రయవిక్రయాలు వాడకం పై కట్టు దుత్తమైన చర్యలు తీసుకొని యువత మత్తుకు బానిస కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు గంజాయి మత్తుకు బానిసైన యువత వారి భవిష్యత్తు సర్వనాననమ్ అవుతుందనీ దీనిపై ఎందుకు గట్టి చర్యలు తీసుకోవడం లేదని అనేక మంది ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. గంజాయికి బానిసైన యువకులు జీవితాలు వ్యర్థం అవుతున్నాయని వారి కుటుంబాలు అస్తవ్యస్తం అవుతున్నాయని, గంజాయి అలవాటు పడ్డ యువకులు కొదరు మృతి చెందగా, కొందరు పిచ్చివాల్లు అవుతున్నారని వారి వారి కుటుంబాలు దుక్కసాగరంలో మునుగుతున్నాయి. ఇప్పటికైన పోలీసు, సంభందిత అధికారులు ఇతర ప్రాంతాలనుండి జగిత్యాల జిల్లాకు సరఫరా అవుతున్న గంజాయి ఆరికట్టాలని, జిల్లాలో క్రయ, విక్రయాలు జరుపుతున్నా వ్యక్తులపై చట్ట ప్రకార గట్టి చర్యలు తీసుకోని యువతను, వారి కుటుంబాలను కాపాడాలని కోరుతున్నారు.

# సీతరామ పట్టాభిషేకానికి పట్టువస్త్రాలు సమర్పించిన బండి సంజయ్..

మొదటి పేజీ తరువాయి..

ఆలయ అభివృద్ధి పనులు, ఆలయ అవసరాలను ఈవో సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాములోరి పట్టాభిషేకానికి పట్టువస్త్రాలు సమర్పించే భాగ్యం ఆ రామచంద్రప్రభువు తనకు కల్పించినందుకు తన జీవితం తన ధన్యం అయిందని బండి అన్నారు. సీతారామచంద్రస్వామి నాటి త్రేతయుగంలో అజ్ఞాతవాసం ముగించుకుని, ఆయోధ్యకు వచ్చి, రాజ్య పట్టాభిషేకం గావించి, పరిపాలన దక్షతను చేపట్టాడని, ఆ సీతారామచంద్రస్వామి దయవల్ల నాటి నుండి నేటి వరకు భారత దేశ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో కలకాలం ఉండాలని ఆ సంతోషంలో మనమందరం ఉండాలని భగవంతున్ని మొక్కినట్లు మంత్రి సంజయ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అభివృద్ధి పథంలో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని, అలాంటి రాజ్యపాలన రాములోరి పాలన రానున్న కొద్ది కాలంలో తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టాభిషేకం



చేస్తారని బండి సంజయ్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఇల్లందకుంట ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బండి సంజయ్‌కుమార్ అధికారులకు, బిజెపి పార్టీ శ్రేణులకు అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్, కొలకాని రాజు, జనార్ధన్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, కొమ్ము అశోక్‌లతో పాటు ఇల్లందకుంట బిజెపి నేతలు, కార్యకర్తలు వందలాది మంది హాజరైయ్యారు. పట్టాభిషేక మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుండి రాములోరి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, మొక్కులు చెల్లించుకుని, పట్టాభిషేక మహోత్సవం తిలకించి ఆనందపరవశంలో మునిగిపోయారు. అనంతరం ఆలయ ఈవో సిబ్బంది కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి శాలువాలతో ఘనంగా సత్కరించి, రాములోరి మెమెంటో అందజేసారు.



# మంత్రి పొన్నం హజరుకాకపోవడంతో..
# ప్రోటోకాల్ దారితప్పింది..



మొదటి పేజీ తరువాయి..

దేవస్థానంలో ప్రతియేట ప్రోటోకాల్ ప్రకారంగా ఆలయ అధికారులు మంత్రులకు, శాసనసభ్యునికి, కలెక్టర్‌కు, జిల్లా పోలీస్ కమీషనర్‌కు, స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపిపి, జిల్లాపరిషత్ చైర్మన్, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ ప్రకారంగా అందుబాటులో ఉన్న పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, పసుపు, కుంకుమలు స్వామి వారికి ప్రభుత్వం తరుపున అందజేసే ఆనావాయితీ ఉంటుంది. ఆలయంలో ఎప్పుడైన నాటి త్రేతయుగంలో నైన, నేటి కలియుగంలో నైన ఖచ్చితంగా అభిజిత్ లగ్న ముహుర్తం 12గంటల సమయంలో స్వామి వారు, అమ్మవారికి తాళిబొట్టు కట్టవల్సి ఉంటుంది. అలాంటిది ఈ సారి ఇల్లందకుంట దేవస్థానంలో రాజకీయ పార్టీల నేతల జోక్యం మితిమీరడంతో, ప్రోటోకాల్ పక్కదారి పట్టిందని, రాములోరి భక్తులు ఇల్లందకుంట గ్రామ ప్రజలు కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు మనస్సు నొచ్చుకుంటున్నారు. అధికార పార్టీకి చెందిన ఒక నేత సరైన సమయానికి కట్టుబడి సకాలంలో తన అనుచర ఘనంతో

కళ్యాణానికి హజరై, తాను భక్తిశ్రద్ధలతో తన వెంట తెచ్చుకున్న పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను తలపై ఎత్తుకుని తీసుకువచ్చి, వేదికపై బ్రాహ్మణులకు అప్పగించారు. 11.15నిమిషాల వరకు కళ్యాణ మహోత్సవానికి ఎవరు వస్తున్నారో...? ఎవరు ఇంక రావడం లేదో..? ఆలయ అధికారులకు, వేదబ్రాహ్మణులకు పక్కా సమాచారం లేదు. స్థానిక శాసనసభ్యునితో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమీషనర్, మరింత కొంత మంది ప్రజాప్రతినిధులు ఈ సారి ఆలస్యంగా రావడంతో, రాములోరికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించే కార్యక్రమం ఆలస్యం కావడం జరిగింది. అప్పటికే ఒకరిద్దరు ప్రజాప్రతినిధులు మేము వచ్చేదాక పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు పొందుపర్చిన గంపలు ఎందుకు పంపించారు..? మీరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ ఆలయ అధికారులను కోపంగా దబాయిస్తూ, మేము తలుసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయంటూ ఆలయ ప్రాంగణంలో హెచ్చరికలు కూడా చేసినట్లు ప్రత్యేక్షంగా చూసిన, విన్న భక్తులు పత్రికలకు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారంగా వచ్చిన పెద్దలలో ముఖ్యులు ఒకరిద్దరు తలపై పాగ చుట్టుకుని, గంపలు తలపై పెట్టుకుని, మేళాతాళాల మధ్య తీసుకువెళ్లేటప్పుడు మిగతా వారు వారి వెంట వెళ్లాలే తప్ప.. హజరైన వారందరికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు నింపిన గంపలు అందరికి అందజేయడం సాధ్యం కాదన్న విషయాన్ని గ్రహించలేకపోయారు. అక్కడ జరిగిన విషయాలను, అప్పటికే ఆలస్యం జరిగిన విషయాలను పరిశీలించని ఒకరిద్దరు నేతలు ఆ నాయకునికి ఏ హోదా ఉందని.. గంప ఇచ్చి పంపారు అని, అధికారులను ప్రశ్నించడం చర్చానీయాంశంగా మారింది. నిజానికి ఆ వచ్చిన నాయకుడు రామభక్తితో తన సొంత సొమ్ముతో వ్యయ, ప్రయాసాలకు ఓర్చి, పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, గంప తీసుకుని వచ్చి, ఆలయంలో పెట్టి పూజలు చేయించి, కళ్యాణ వేదిక వద్దకు తీసుకెళ్లి సమర్పించారు. ఆ విధంగా తమ సొంత ఖర్చులతో కళ్యాణానికి హజరైన 50వేల మంది భక్తులు సైతం భగవంతునికి సమర్పించుకోవచ్చు. అలాంటిది కొందరు ప్రజాప్రతినిధులు రాములోరి ఆలయ అధికారులను సొంత పార్టీ నేతలను నిందించడం సబబు కాదని, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నాడు ఆలయంలో ఈ ప్రోటోకాల్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించడం వల్ల ఈ గంపల కొట్లాట.. వల్ల 12గంటలకు అభిజిత్ లగ్నంలో కావల్సిన కళ్యాణ తంతు, 12.30 నుండి 12.46 నిమిషాల మధ్యన జరగడం పట్ల రాములోరి భక్తులు తీవ్ర అసహనానికి, ఆవేదనలకు గురైయ్యారు. దీనికి తోడు రాములోరి కళ్యాణానికి ఆలయ పాలకవర్గం, ఆలయ అధికారులు అన్ని విధాల ఏర్పాట్లు చేసినప్పటికి రాములోరి కళ్యాణ మంటపం లోపల భక్తులు ఆశించిన మేరకు సప్త వర్ణాల పుష్పాలతో భక్తులను ఆకట్టుకునే విధంగా అలంకరణలు చేయకపోవడం, అందులో ఒక విద్యుత్ లైట్ కూడా అమర్చకపోవడంతో మసకగా ఉన్న పెళ్లి వేదికలో 12.05నిమిషాల ప్రాంతంలో అప్పుడు ఎలక్ట్రిసిటీ సిబ్బంది వచ్చి, ఫ్లడ్ లైట్‌లను వెలిగించారంటే.. ఏ మేరకు పట్టింపుతో పనులు సమకూర్చారో..? అని అక్కడకు వచ్చిన భక్తులు ముక్కున వేలేసుకున్నారు. ఇప్పటికైన ఆలయ అధికారులు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ నిబంధనలకు లోబడి ఆత్మసాక్షిగా విధులు నిర్వర్తించాలని ఆలయానికి దైవకార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చే ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు ఎవరైన ముందుగా భగవంతునికి భక్తులమన్న విషయం, ఆ తర్వాత ప్రజలకు సేవకులం అన్న విషయం.. గుర్తెరిగి అందరితో మసులుకోవాలని, కళ్యాణ మహోత్సవానికి హజరైన రాములోరి భక్తులు ప్రజాప్రతినిధులకు,



# రాజీవ్ యువ వికాసం ద్వారా మైనారిటీ క్రైస్తవ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

-ఈ నెల 14 లోపు రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తులు చేసుకోవాలి

- పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభింపబడిరదని పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డ్విలెట్ తెలిపారు. ఈ పథకానికి ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉందని తెలిపారు. గోదావరిఖనిలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో, స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హనీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పొరేషన్ ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ఈ ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్ లైన్ పోర్టల్ వెబ్ సైట్ లేదా సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన క్రైస్తవులకు గరిష్టంగా రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని, సహాయం కింద 70 నుంచి వంద శాతం సబ్సిడీ అందించబడు తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రైస్తవలందరూ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాస్టర్ బి.రవి పాల్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ జె.ప్రజార్చి, ఉపకోశాధికారి పాస్టర్ డి.గాబ్రియేల్, కార్యనిర్వాహక సభ్యులు పాస్టర్ రవి వర్మ, పాస్టర్ ఈ.థామస్, పాస్టర్ చందర్ పాల్, పాస్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గడ్డి మందు త్రాగి వ్యక్తి మృతి

జూలపల్లి,ప్రభాతవార్త:



వివరాల్లోకి వెళితే జూలపల్లి గ్రామానికి చెందిన ఎండి. అజ్గర్ పాషా, తండ్రి హైదర్ 43 సం,, ముస్లిం అనున తడు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో లష్కర్గా పనిచేస్తు న్నాడు. అతనికి ఇద్దరు కూతుర్లు సంతానం కలరు.పెద్ద కూతురికి వివాహం అయింది. చిన్న కూతురు అయిన సల్మా 19 సం,,లు అనునామే మార్చి 27 రోజున జూలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని తల్లిదండ్రులకు తెలియకుండా ప్రేమ వివాహం చేసుకున్నది.ఇట్టి విషయంగా తను చిన్నప్పటినుండి పెంచి పెద్ద చేసి కంటికి రెప్పలా చూసుకున్న తన కూతురు తనకి తెలియకుండా,తల్లిదండ్రులను కాదని ప్రేమ వివాహం చేసుకున్నదని బాధపడుతూ మనస్తాపం చెంది ఆదివారం తాను కౌలుకు చేస్తున్న పొలం వద్ద గడ్డి మందు త్రాగగా, చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి 8.20గంటలకు చనిపోయినాడు అని డాక్టర్ లు తెలిపినారని, మృతుడి భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ రెడ్డి తెలపడం జరిగింది.

## ఓసిపి 3 నూతన పిఒకు టీబీజీకేఎస్ నేతల పరిచయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులను నూతనంగా ఓసిపి 3 పిఒగా బాధ్యతలు స్వీకరించిన ఉదయ్ హరిజన్ కి సోమవారం పరిచయం చేశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణి అభివృద్ధి పట్ల ఎల్లవేళలా బాధ్యతతో వ్యవహరిస్తుందని, ఉత్పత్తి, ఉత్పాదకత, సేఫ్టీ కి సంబంధించిన విషయాలలో యాజమాన్యానికి సహకరిస్తూ కార్మిక సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, ఓసిపి 3 అద్భుత ప్రగతి సాధించే విధంగా సహకరిస్తామని, ఓసిపి 3 కి సంబంధించి అధిక ఉత్పత్తి నిర్దేశించిన క్రమంలో నూతనంగా యంత్రాలను కొనుగోలు చేయాలని, గ్రేడర్లు, డోజర్స్, డీజిల్ బోజర్లను, ట్యాంకర్లను కొనుగోలు చేసి కార్మికులకు అందుబాటులో కి తీసుకువచ్చి ఉత్పత్తిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు ఐ.సత్యం, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, రవీందర్ రెడ్డి, చెలుపూరి సతీష్, మామిడి తిరుపతి, కూర తిరుపతి, రవితేజ, హమీద్, దాసరి శ్రీనివాస్, రమేష్, లింగా రెడ్డి, సుందర్, వెంకటేష్, హరి ప్రసాద్, లింగారెడ్డి, కొమరయ్య, రాజేశం, రాకేష్, శ్రీనివాస్, సదయ్య, రమేష్, రత్నాకర్ రెడ్డి, డి. శ్రీనివాస్, నరేష్, శ్రీనివాస్, మహేందర్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వ్యక్తి ఆత్మ హత్య

క్యోడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన రాచర్ల ప్రకాశ్ (54) తండ్రి భూమయ్య కులం పద్మశాలి సోమవారం రోజున తను అద్దె ఉంటున్న ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు కొడిమ్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు. మృతుడు గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్థిక ఇబ్బందుల వలన బాధపడుతున్నాడని అతని దగ్గర అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకుండా అతడిని ఇబ్బందులకు గురి చేయడం వలన అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చేయాలని తరచూ గొడవ పెట్టడంతో ఈనెల 6వ తేదీ ఆదివారం రాత్రి కూడా ఇంటి యజమానితో గొడవ జరగగా అద్దెకుంటున్న ఇంట్లోనే ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకున్నాడని 7వ తేదీన ఉదయం ఏడు గంటల సమయంలో తన భార్య చూసేసరికి చీరతో ఉరి వేసుకొని మరణించినట్లు

## ఏర్పాట్లలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు

- కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:



కోదండ రామాలయంలో జరిగిన శ్రీరామనవమి కల్యాణ మహోత్సవ ఏర్పాట్లలో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్కరికి ఆలయ చైర్మన్ గట్ల రమేష్ ధన్యవాదాలు తెలిపారు. గోదావరిఖని రాంమందిర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరాముడి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత అద్భుతంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా అదనపు కలెక్టర్, నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ, డిఇ రామన్, ఎఇ రాంజీ, సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, సివిల్ అధికారి వరప్రసాద్, సూపర్ వైజర్ నవనీత్ రెడ్డి, ఎసిపి మడత రమేష్, సిఐ ఇంద్రసేనా రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకరించిన కమిటీ సభ్యులకు, ఆలయ ఈఓ, పూజారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో ఎక్సైజ్ దాడులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గంభీరావుపేట మండలంలో గిరిజన తండాల్లో సోమవారము ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగన్నపేట, ముచ్చర్ల గిరిజన తండాల్లో దాల్ చేశారు. దాడులలో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 12 లీటర్ల నాటు నాటు సారాను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి అనుమానితులైన ఈరోజు వ్యక్తులను తహసిల్దార్ మారుతి రెడ్డి సమక్షంలో బైండోవర్ చేశారు. నాటు సారా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. నాటు సారా మరియు గంజాయి విక్రయాలపై ఎప్పటికప్పుడు సమాచారము అందివ్వాలని కోరారు. దాడులలో డిటిఎఫ్ ఎస్ ఐ శైలజ, సిబ్బంది రాజు, కిషోర్, మల్లేష్ వర్మ, రాకేష్, సుమన్ పాల్గొన్నారు.



## మహిళను లైంగికంగా వేదించిన నిందితుడికి జీవిత ఖైదు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన వివాహిత మహిళను అదే గ్రామానికి చెందిన ఇల్లంతకుంట శ్రీధర్ వయస్సు 28 సంవత్సరాలు అనే వ్యక్తి తరచూ లైంగికంగా వేధిస్తూ ఉండేవాడు. తేదీ 14వ తేదీ ఏప్రిల్ 2019 రోజున మధ్యాహ్నం సమయంలో వివాహిత ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోకి ప్రవేశించి లైంగిక కోరిక తీర్చమని వేధించగా లేదంటే చంపుతానని బెదిరించగా అందుకు ఆ వివాహిత ఒప్పుకోనందున శ్రీధర్ తన వెంట తెచ్చుకున్న కిరోసిన్ దబ్బాతో వచ్చి ఆ యొక్క మహిళను చంపాలనే ఉద్దేశంతో ఆమెపై కిరోసిన్ పోసి నిప్పటించగా ఈ సంఘటనలో ఆ యొక్క మహిళ తీవ్ర గాయపడగా మహిళను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు అయిన ఇల్లంతకుంట శ్రీధర్ ని కోర్టులో హాజరు పరచగా కేసును విచారించిన గౌరవ న్యాయమూర్తి నీలిమ నిందితునికి జీవిత ఖైదుతో పాటు 102000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో పీపీ గా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ అధికారిగా నాగేందర్, కిషోర్ గార్లు, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ లు నిందితులకి శిక్ష పడటంలో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించి కేసులో నిందితునికి జైలు శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.


**పత్రికా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లైంట్ అయిల సూర్యనారాయణ (టీవీ సూర్యం ) గారు సారంగాపూర్ మండలం గణేష్ పల్లి నుండి బీర్పూర్ గుట్ట వరకు 120 సిమెంట్ స్తంభాలను వేయడం జరిగింది. వాటి ద్వారా నా క్లైంట్ "వి" డిజిటల్ కేబుల్ ప్రసారాలు కొనసాగిస్తున్నారు. అయిల సూర్యనారాయణ (టీవీ సూర్యం) గారికి ఈ స్తంభాలపై పూర్తి హక్కులు ఉన్నాయి. ఈ స్తంభాలపై This Pole Property belongs to TV SURYAM అని స్పష్టంగా వ్రాయబడింది. అయితే, గుర్తు తెలియని వ్యక్తులు ఈ స్తంభాలపై అనుమతి లేకుండా వైర్లు బిగించినట్లు మా దృష్టికి వచ్చింది. ఈ చర్య చట్టవిరుద్ధం మరియు అయిల సూర్యనారాయణ (టీవీ సూర్యం) గారి ఆస్తి హక్కులను ఉల్లంఘిస్తుంది. కాబట్టి, ఈ ప్రకటన ద్వారా, అనుమతి లేకుండా బిగించిన వైర్లను వెంటనే తొలగించాలని సంబంధిత వ్యక్తులను హెచ్చరిస్తున్నాము. ఒకవేళ ఈ ప్రకటనను ధిక్కరించి స్తంభాలకు ఉన్న వైర్లను తొలగించని పక్షంలో, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

సంప్రదించవలసిన వివరాలు:

అయిల సూర్యనారాయణ (టీవీ సూర్యం)

Sd/.

M.PANDURANGA VITTAL, ADVOCATE,

H.No.1-3-157/2,KRISHNA NAGAR,

JAGTIAL DIST 505 327, Cell:9849213761.

# వార్త కథనానికి స్పందన

## ప్రభుత్వ భూమిలో కబ్జాలను తొలగించాలని కోరుతూ రైతుల ధర్నా

**భీమారం, ప్రభాతవార్త** "కంచె చేను మేపిస్తుందా" అన్న వార్త దినపత్రికలో సోమవారం ప్రచురిత కాగా ఈ వార్త కథనానికి స్పందించిన గ్రామస్తులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సుమారు రెండు గంటలపాటూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలాలలో కొందరు అక్రమంగా కట్టడాలు నిర్మించారని, వాటిని తొలగించి వాటి స్థలం లో నూతన మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించే వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు, 30 పడకల ఆసుపత్రి భవనానికిఉపయోగించుకోవాలని గ్రామస్తులు కోరారు. గ్రామ ప్రజలు కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిని ఖర్చు పెట్టుకొని సదును చేసి రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంగా ఏర్పరచుకున్నారని, ఇప్పుడు అదే స్థానంలో ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తే ప్రజలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లేకపోయి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను కూల్చివేసి వాటి స్థానంలో 30 పడకల ఆసుపత్రి, తదితర ప్రభుత్వ కార్యలయాలు నిర్మించుకోవడానికి స్థలం అనుకూలంగా ఉంటుందని, గ్రామం లోని అన్ని కుల సంఘాల పెద్దమనుషులు



ఏకగ్రీవంగా తీర్మానం చేశారన్నారు. ప్రభుత్వ భూమిలో కబ్జాకు గురైన నిర్మాణాలను కూల్చి వేయాలని గ్రామస్థులు చెప్పినా తహసీల్దార్ వాటిని కూల్చకపోవడం తో సోమవారం ఉదయంస్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట గ్రామస్తులు అన్ని కుల సంఘాలు నాయకులు శాంతియుతంగా ధర్నా చేపట్టారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐ కి వినతి పత్రం అందజేసి సమస్య పరిష్కారం అయ్యేవరకు శాంతియుతంగా పోరాడుతామని గ్రామస్తులు, కులసంఘ సభ్యులు, యువకులు వెనిదిరిగారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల కేంద్ర కుల సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ మన పార్టీ వ్యవస్థాపనకు పునాదులు వేసిన డాక్టర్ శ్యామ ప్రకాష్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ జి, ఎల్ కే అద్వానీ వారు అప్పుడు కష్టపడి చేసిన ఫలితం ఇప్పుడు పార్టీ ఇంత బలోపేతంగా తయార య్యిందన్నారు. ప్రతి కార్యకర్త రాబోయే స్థానిక ఎన్నికలలో రాగద్వేషాలు లేకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసి ప్రతి గ్రామంలో సచివాలయం పై బిజెపి జెండా ఉండేలా ప్రతి పట్టణంలో మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగురవేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి అన్ని పదవులు బిజెపి కైవసం అయ్యేలా ప్రతి కార్యకర్త తమ బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో, స్థానిక శ్రీ సీతారామ స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో చాయ్ పె చర్చ నిర్వహించి, పట్టణ కార్యకర్తల నాయకులతో పార్టీ భవిష్యత్తు కార్యచరణ పై అభిప్రాయ సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఇట్యల నవీన్ చెట్లపెల్లి సాగర్, జిల్లా నాయకులు సుదవేణి మహేష్ ఇందూరు తిరుమల వాసు కస్తూరి లక్ష్మీనారాయణ, పట్టణ మాజీ అధ్యక్షులు సిరిమల ధనంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు, జక్కుల జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు పెండెం గణేష్, మాడవేనీ నరేష్ పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ కంఠం ఉదయ్ ఒల్లోజి నాగేష్, ఏళ్లాల నారాయణ రెడ్డి కలాల సాయిచంద్ పోతుగంటి శ్రీనివాస్ ,బెక్కం అశోక్, సాడిగా మహేష్, అక్కినపల్లి వెంకటరమణ రాధారపు సత్యనారాయణ, మిట్టపల్లి రవీందర్,మరియు పట్టణ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు వివిధ మోర్చాల నాయకులు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుని బాధ్యత

*కథలాపూర్ (ఏప్రిల్ 7 ప్రభాతవార్త)*

ఏఐసీసీ,పిసిసి పిలుపు మేరకు జై బాపు జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా సోమవారం ఉదయం కథలాపూర్ మండలం ఇప్పపల్లి పోతారం గ్రామాలలో మండల్ కాంగ్రెస్ టీం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం అంటేనే మన అందరికి మనం పొందే హక్కులను , అలాగే పేద బడుగు బలహీన వర్గాలకు ఈ రాజ్యాంగమే అందరికీ సమాన న్యాయం, మనకు నచ్చిన నాయకులను ఎన్నుకునే అటువంటి స్వేచ్ఛను కూడా ఈ రాజ్యాంగమే కల్పించింది, దీనిని రచించినటువంటి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని ప్రపంచ దేశాలే గొప్ప మేధావిగా అభివర్ణిస్తూ ఉంటే మన దేశంలోని మేధావులము అని అనుకునే కొందరు స్వార్థపరులు తమ అధికార కాంక్షతో రాజ్యాంగాన్ని మార్చాలంటూ వ్యాఖ్యానించడం దురదృష్ట కరమని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి యొక్క భారతీయుని బాధ్యత అంటూ ఇప్పపల్లి పోతారం గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు రాజ్యాంగం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా కథలాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, పిసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తొట్ల



అంజయ్య,తిలీది చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి,ఉపాధ్యక్షుడు వ్యగ్యారపు శ్రీహరి, వెలిచాల సత్యనారాయణ,రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, జిల్లా కార్యదర్శి ధనుంజయ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండోలోజి నరేష్ చారి కరపు గంగాధర్ జవ్వాజి అదిరెడ్డి పోతారం గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సయ్య ,జవ్వాజి రవి, లింగ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, ముదం శేఖర్, పాల నవీన్,మ్యాధారవేని రాజు లీదీ రెహన్ సిరికొండ రాములు బుపెల్లి రాజా గంగారాం కుప్ప రాజారెడ్డి తోకల దేవయ్య మొయినోద్దీన్ బుపెల్లి సాయన్న ప్రశాంత్ పటేల్ శంబ నరేష్ మాల్యాల నరేందర్ జక్కుల లక్ష్మి నారాయ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపుడు వేలు నిర్వీర్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును ద్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల మండలం మోరపల్లి గ్రామంలో మహానీయుడు అంబేద్కర్ విగ్రహన్ని ద్వంసం చేసిన దుండగు లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని



పేట భాస్కర్ కోరారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సజ్జు, మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు షాహిద్ మహ్మద్ షేక్, గాలి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



# మెగా ఉచిత వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కింగ్స్ గార్డెన్లో కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సందర్శించి వైద్య పరీక్షల నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల ఇండయన్ మెడికల్ అసోసియేషన్, జమాతే ఇస్లామి హిందూ, గైనకాలజీ ఆధ్వర్యం లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు మునుముందు మరెన్నో నిర్వహించాలని కోరారు. ఎలాంటి అవసరం ఉన్నా తాను అన్ని విధాలా అండగా ఉంటానని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి పేద వాడికి అందజేస్తున్నా మన్నారు.ఇప్పటి వరకు కోరుట్ల నియోజకవర్గంలో రెండు కోట్ల రూపాయల వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అంద జేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కెమాంగ్స్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనుప్ రావు, ఐఎంఏ వైద్యులు డాక్టర్ అనుప్ రావు, వైద్యులు రేగొండ రాజేష్, జ్యోత్స్న,శృతి, అనురాధ, జగదీశ్వర్, దీప్తి, అవినాష్, వేణుగోపాల్, మధుశ్రీ, వోడ్నాల నరేష్, ముక్క ఇంద్రనీల్, గీత ఇంద్రనీల్,అనురాగ్, మహదేవ్, రమేష్,గంద్ర కేశవ అన్వేష్, మనోహర్, సోమేష్ పట్టణానికి చెందిన వైద్యులు మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు జమాతే ఇస్లామీ హిందూ ఉమెన్స్ వింగ్ సభ్యులుపాల్గొన్నారు

# గ్రామాలలోని మామిడి తోటలను సందర్శించిన తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**



జగిత్యాల జిల్లాలోని వివిధ గ్రామలలోని మామిడి తోటలను శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్తలు సందర్శించారు ప్రస్తుతం మామిడి తోటలు కాయ వృద్ధి చెంది టెంకె గట్టిపడే దశలో ఉన్నాయి అని పలు తోటలలో తామర పురుగు ఉధృతిని గమనించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు సాధారణంగా మామిడి తోటలో తేనె మంచి పురుగు పూత పింద దశలో ఆశించి నష్టాన్ని కలుగజేస్తుంది తేనెమంచు పురుగు అదుపులో ఉన్నప్పటికీ తామర పురుగు వలన పిందరాలడం మంగు ఏర్పడి కాయ అమ్మకానికి పనికిరాకుండా చేస్తుందని అన్నారు నివారణ చర్యగా పురుగుల ఉధృతిని బట్టి ముందుగా వేపనూనె 3 మీ.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తర్వాత ఫిప్రోనిల్ 80 శాతం డబ్ల్యు జి 0.2 గ్రా.లేదా స్పైనోసాడ్ 45 శాతం ఎస్ సి 0.3 మీ.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని అలాగే సింథటిక్ పైరిత్రాయిడ్ కీటకనాశినిలను ఈ సమయంలో వాడరాదని సూచించారు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త డా. వై. వెంకన్న ఫామ్ మేనేజర్ బండారి నరేష్ ఫల పరిశోధన స్థానం సంగారెడ్డి శాస్త్రవేత్త శ్రీ. ఏ. నితీష్ ఉద్యాన అధికారి శ్రీ మహేష్ మామిడి రైతులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



జగిత్యాల టౌన్ ప్రభాత వార్త ...

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం సౌజన్యంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావ్నేశ లో సి.ఐ కృష్ణ మూర్తి మాట్లాడుతూ అమాయకంగా ఉండే యువతను, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న యువతను, డ్రగ్స్ ముఠా మాయ చేసి వారికి మత్తుపదార్థాలను అలవాటు చేయడమే కాకుండా , వారికి డబ్బులు ఆశ చూపి మాదకద్రవ్య కాల అమ్మకాన్ని ప్రోత్సహిస్తున్నారని కావున యువత అపరిచితులైన వ్యక్తులను నమ్మకూడదని మీరు ఎన్ని ఇబ్బందులు పడిన తాత్కాలిక సంతోషం కొరకు మాదకద్రవ్యాల వైపు ఆకర్షితం కాకుండా మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న కలలను సాకారం చేయడంలో కృషి చేయాలని హితవు పలికారు. ప్రస్తుతం అనేక మంది యువత డ్రగ్స్ మహమ్మరిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ఆ మత్తులో అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని హత్యలు, లైంగిక అత్యాచారాలు లాంటి నీచమైన పనులకు ఒడిగడుతున్నారని కావున యువత ఇప్పటికైనా మేల్కొని సామాజిక మాధ్యమాల ద్వారా గాని ఇతర రకాలుగా గాని కొత్త వారితో స్నేహం ఏర్పరచుకొని ఇలాంటి హాని ట్రాప్ లో ఎవరు పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ స్ ఐ రమేశ్ మాట్లాడుతూ నార్కోటిక్ డ్రగ్స్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్స్ చట్టము 1985 చాలా శక్తివంతమైనదని ఈ చట్టం ద్వారా మత్తు పదార్థాలు సేవించిన వారికి ఆరు నెలలు ,రవాణా చేసే వారికి10 సంవత్సరాల పైన కఠిన కారాగారా శిక్ష ఉంటుందని అలాగే ప్రతి పోలీస్ స్టేషన్లో డ్రగ్ డిటెక్షన్ కిట్స్ అందుబాటులో ఉన్నాయని ఇవి 13 రకాల డ్రగ్ లోఏ ఒక్క దానిని సేవించిన యంత్రం గుర్తిస్తుందని కావున యువత మత్తుపదార్థాలకు ,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ చదువులపై దృష్టి సారించాలని తెలిపారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో ఆంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా విద్యార్థులు మత్తుపదార్థాలకు ఆకర్షితులైనట్లయితే వెంటనే సమాచారం అందించి వారిని కాపాడవలసిందిగా తెలిపారు . అనంతరము విద్యార్థులచే మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు తెలంగాణ యాంటీ నార్కోటిక్ డ్రగ్ పోస్టర్ను ఆవిష్కరించారు . కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు యన్ సంగీత రాణి, డి సుజాత, యన్ వాసవి,అధ్యాపక బృందం పాల్గొన్నారు .

# దళారులు చెప్పిందే ధర

## మామిడి రైతులకు భరోసా కల్పించాలి

### -ప్రజావాణిలో కలెక్టర్ కు రైతు ఐక్యవేదిక వినతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల మామిడి నాణ్యతలో జాతీయ మార్కెట్లో పేరు ప్రఖ్యాతలు గాంచిన మామిడి కాయను బహిరంగ వేలం వేసి కొనుగోలు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు రైతులు ఐక్యవేదిక నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు.మామిడి రైతులకు దళారుల సమస్య తప్పించి బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేయాలని రైతు ఐక్యత రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి కోరారు.ఈ సందర్భంగా రైతు ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ స్థానిక వ్యాపారులతో పాటు ఆయా నగరాల నుంచి ఇక్కడికి మామిడి కొనుగోలు కోసం నెలరోజుల ముందే దళారులు మొదలు పెడుతారనీ.ముంబై,ఢిల్లీ ఫ్రూట్ మార్కెట్ వ్యాపారులు దళారులను రంగంలోకి దించి చౌకగా మామిడి రకాలను కొనుగోలు చేస్తున్నా రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఐక్య వేదిక నాయకులు వాపోయారు.దళారుల దందా.. ప్రత్యేక బాక్సుల్లో ప్యాకింగ్ చేసి లారీలు, కంటైనర్లలో ఎగుమతులు చేస్తున్నారు. గతేడాది ఈ దళారులు రైతులతో మాట్లాడుకొని నేరుగా తోటలకు వెళ్లి కాయలను కూలీలతో కోయించి జగిత్యాల మామిడి మార్కెట్ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న అడ్డాలకు తరలించి అక్కడ బాక్సుల్లో ప్యాకింగ్ చేసి ఎగుమతి చేస్తున్నారు.. ఈసారి మామిడి దిగుబడి గణనీయంగా పడిపోయింది.వాతావరణంలో సంభవించిన మార్పుల కారణంగా పూతదశలోనే రాలిపోయింది. దీంతో కేవలం 50 శాతం మాత్రమే మామిడి దిగుబడి రావడంతో ఈసారి కూడా రైతుకు నిరాశే మిగులుతుంది.. దానికి తోడు దళారుల మాయజాలంతో రైతులు తీవ్రంగా నష్టం చవిచూడాల్సి వస్తుంది..కాయ పరిమాణం తగ్గిందంటూ సాకులు చెప్పి ఫ్రూట్ మార్కెట్ ధర కంటే తక్కువగాచెల్లించి రైతులను నిలువు దోపిడీ



చేస్తున్నారు. అడ్డాల్లో ముంబయి, ఢిల్లీ రాష్ట్రాల నుంచే కూలీలుగా ఇక్కడికి రప్పించుకుంటున్నారు. మామిడి కాయల సైజ్లను బట్టి ఏ, బీ గ్రేడ్ చొప్పున ప్లాస్టిక్ బాక్సుల్లో కాయకు కాయ తగిలి దెబ్బతిన్నకుండా మధ్యలో న్యూస్ పేపర్ పెట్టి వరుస క్రమంగా నిల్వచేస్తున్నారు. ఈ సారి దిగుబడి పడిపోవడంతో ఉద్యానశాఖ అధికారులు దిగుబడిని అంచనా వేయలేకపోతున్నారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం పండ్ల తోటల సాగుకు రాయితీలు అధికంగా ఇస్తుండడంతో ప్రతి ఏడాది మామిడి సాగు విస్తీర్ణం పెరిగింది. మామిడిలో మేలైన హైబ్రీడ్ రకాలను ఎంచుకొని మొక్కలను పేరుమోసిన నర్సరీల నుంచి తెచ్చి నాటుతున్నారు. దీంతో జగిత్యాల ప్రాంతంలో ఎటు చూసినా పచ్చగా మామిడితోటలు కనిపిస్తాయి.కానీ నేటి దళారుల మాయజాలంతో మామిడి రైతు తీరు అగామ్య గోచరంగా తయారైంది.. ఇప్పటికే అనేక చోట్ల మామిడి రైతులు మామిడి తోటలలో యాజమాన్యం పెట్టుబడితో.. దిగుబడులు రాక నష్టాలను భరించలేక చెట్లను తొలగిస్తున్నారు.. రాబోయే కాలంలో మామిడి మార్కెట్ కు పేరు గాంచిన జగిత్యాల ప్రాంతంలో మామిడి తోటలు కనుమరుగయ్యే పరిస్థితి లేకపోలేదు.. ప్రభుత్వం నష్ట నివారణ చర్యలకు రంగంలోకి దిగి దళారుల చేతిలో ఉన్న మామిడి కొనుగోలును బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేయాలని రైతు ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక నాయకులుఏలేటి స్వామి రెడ్డి,బందేల మల్లన్న, కొట్టాల మోహన్ రెడ్డి,వేముల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ మొరపల్లి గ్రామంలో రాజ్యాంగం గ్రహీత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు అనంతరం జగిత్యాల రూరల్ సిఐ కి ఫిర్యాదు చేయడం జరిగింది అనంతం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి రక్షణ లేనప్పుడు దళితులను ఎలా రక్షణ ఉంటుందని వారు వాపోయారు రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాలను దళితులను రక్షి ంచడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు వెంటనే దుండగులను కఠినంగా శిక్షి ంచాలని లేని యెడల పెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ సీనియర్ నాయకులు దుమల రాజ్ కుమార్ జనసేన పార్టీ నియోజవర్గ ఇన్చార్జి బెక్కం జనార్ధన జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి కిషన్ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు నియోజకవర్గ ఇన్చార్జి ఇన్చార్జి బొల్లరపు



దివాకర్ కో ఇన్చార్జి పొండేటి సునీల్ ఎమ్మార్పీఎస్ నాయకులు బొల్లె అనిల్ కాశవత్తుల సతీష్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణు ఎం ఆర్ పి ఎస్ మండల రూరల్ ఉప అధ్యక్షులు బొల్లె గంగారాం (బన్నీ) గ్రామ మాదిగ సంక్షేమ సంఘం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు



జగిత్యాల వార్త

# సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం

బీర్పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఇటీవల ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం కోసం రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్నబియ్యం పథకం ప్రారంభించగా చర్లపల్లి గ్రామంలో బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి గంగాధర్ చేతుల మీదగా సన్న బియ్యం పంపిణీ పథకం ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవారు నాణ్యమైన ఆహారం తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఆలోచించి సన్న బియ్యం అందజేయడం చాలా అభినందనీయమని పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేద ప్రజల ఆశాజ్యోతి గుండెచప్పుడు పేదవారికి అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.

# ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల వ్యవస్థికరణ పథకంపై శిక్షణ తరగతులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం సోమవారం రోజున ఐకెపి సెర్ప్ కార్యాలయంలో జిల్లా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ చరణ్ దాస్ మాట్లాడుతూ మహిళ సంఘాల



ఆర్థికంగా ఎదగాడానికి వివిధ ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేసుకొని అభివృద్ధి చెందాలని అందులో భాగంగా ప్రధానమంత్రి సూక్ష ్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల వ్యవస్థికరణ పథకం పి.యం.ఎఫ్.ఎమ్.ఇ.ద్వారా 35 శాతం సబ్సిడీ తో రుణాలు అందివ్వడం జరుగుతుందని అన్నారు పి.యం.ఎఫ్.ఎమ్.ఇ. ద్వారా రుణాలు తీసుకొని వివిధ రకాల యూనిట్లు పెట్టుకున్న వారికి శిక్షణ తరగతులు నిర్వహించారు జిల్లా డి.పి.యం. వెంకటేష్ మాట్లాడుతు వివిధ రకాల ఉత్పత్తులకు సంబంధంచి మంచి నాణ్యతతో కూడిన ఉత్పత్తు లతో పాటు వాటి కి ప్యాకింగ్ బ్రాండింగ్ అతి ముఖ్య మని తద్వారా మంచి మార్కెటింగ్ సౌకర్యం ఏర్పడి ఆ వస్తువులకు డిమ్నాడ్ పెరిగి యూనిట్ నిర్వాహకులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు మూడు రోజుల పాటు ఇట్టి శిక్షణ ఉంటుందని శిక్షకులు తెలిపారుఇట్టి శిక్షణ లో జిల్లా రిసోర్స్ పర్సన్ వంశీ కృష్ణ జిల్లా స్థాయి శిక్షకులు కోల. శ్రీనివాస చక్రవర్తి మండల ఏపియం వోదెల. గంగాధర్ సి సి.లు పి.గంగారాం బి. రవీందర్ బి. మరియా జి. శ్రీనివాస్ పి. విద్యాసాగర్ సిబ్బంది పద్మ సురేందర్ జగిత్యాల రూరల్ అర్బన్ సారంగాపూర్ వెల్గటూర్ మండలాలకు చెందిన యూనిట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీరు లేదని చింతించకండి

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

రబిలో వేసిన వరిపంటలకు సాగునీరు లేదని రైతులు చింతించవద్దని మండల వ్యవసాయాధికారి కృష్ణకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గురిజాల గ్రామంలో వరి పంటలను పరిశీలించారు. ఈ సంవత్సరం వేసవిలో మండలంలో 5600 ఎకరాలలో సాగు అయిందని ప్రస్తుతం వరి పంట పాలుపోసుకునే దశ నుంచి గింజ గట్టిపడే దశలో ఉందన్నారు. ఇప్పటి నుండి మూడు నుంచి నాలుగు తడువల నీరు ఉంటే వరి కోత దశకు వస్తుందన్నారు.

# ప్రజలు అంబేద్కర్ ను అదృశ్య దేవుడిగా కొలుస్తారు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ప్రభావంతో దేశంలో ప్రజల్లో సామాజిక పరివర్తన నెలకొందని,దేశ ప్రజలు అంబేద్కర్ ను అదృశ్య దేవుడిగా కొలుస్తారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ పరిహార సమావేశంలో భాగంగా మండలంలోని ఆత్మకూర్ గ్రామం నుండి ఆత్మనగర్ గ్రామం వరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కార్యకర్తలతో కలిసి జువ్వాడి నర్సింగరావు సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈసంద ర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లా డుతూ..కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడారని,జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన వారికి మద్దతుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు.ప్రతి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయనను ప్రజలు పూజిస్తున్నారని,అటువంటి గొప్ప నాయకుడిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిర సనలు తెలియజేయడానికి, అంబేద్కర్ స్ఫూర్తిని ప్రదర్శించడానికి ప్రతిచోటా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తు న్నామ న్నారు.అనంతరం ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు కాటిపల్లి ప్రదీప్,నేరెళ్ల శ్రీనివాస్, చిలివేరి దిలీప్ గౌడ్,నేరెళ్ల శ్రీధర్,తిపిరెడ్డి జీవన్ రెడ్డి,తిపిరెడ్డి నర్సారెడ్డి, పాలెపు నీల,చిలివేరి విజయ్,ఏలేటి మహిపాల్ రెడ్డి, పసుల సుమన్,నవీన్, నరేష్,నర్సయ్య, లింగారెడ్డి, రాకేష్,గంగాధర్,అజయ్,కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మోహన్ రెడ్డి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కంతి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య,సోమ భూమేశ్వర్,వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి లు సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..2025-26 సంవత్సరానికి గాను బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని,మొత్తం 137 మంది న్యాయవాదులకు గాను135 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.అలాగే జాయింట్ కార్యదర్శి గా గజేల్లి రామ్ దాస్, కోశాధికారిగా పడిగేలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి గా బిగుల్లా శంకర్, లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్య లు ఎన్నికయ్యారని అన్నారు. మహిళా ప్రతినిధిగా ఆకుల మానస, కల్చరల్ కార్యదర్శిగా మెడి చెల్మలా సుమలత, సీనియర్ ఈసీ మెంబర్లు గా శేఖర్, సత్య నారాయణ,నర్సాగౌడ్, జూనియర్ ఈసీ మెంబర్లుగా గంగాధర్, గోపి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించడం జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలం లోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన కాల్వకోట6అంజయ్య ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి, అనారోగ్యం కారణంగా ఇంటికి వచ్చి ఇటీవల మృతి చెందగా.. అతని కుటుంబ సభ్యులకు సోమవారం జగ్గాసాగర్ గల్ఫ్ ఉద్యమ సమితి ద్వారా రూ. 16000 వేలు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బత్తిని భూమేశ్వర్,ముత్యాల మహేష్, పావు రాజేందర్,కోరం అంజయ్య, యెల్ల రవి,కటికే కిషన్,అల్లే నరేష్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి మున్సిపల్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో ప్రభుత్వ హాస్పిటల్లో అనాథ వ్యక్తి గత రెండు రోజుల క్రితం చనిపోయినందున అతని బంధువులు ఎవరు రానందున మున్సిపల్ ఆధ్వర్యంలో అనాథ శవాను ఖననం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, రైటర్ ధనంజయ్ ముజీబ్, నిజాం,అశోక్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని పర్శునాయక్‌తండాలో ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా ఇందిరమ్మ గృహాలను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల యూనిఫామ్ సకాలంలో అందించాలి

**- ఎంపీడీవో, ఎంఈఓ**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత మరియు కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశము సోమవారం మండల విద్యాధికారి వై రమేష్ అధ్యక్షతన నిర్వహించినారు ఈ సమావేశంలో మహిళా సంఘాల తో 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థుల యూనిఫామ్ కుట్టించడం అలాగే మే నెల 29 తారీకు వరకు పాఠశాలలకు యూనిఫామ్ అందించడం గురించి అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రోగ్రెస్ పై ఏప్రిల్ 9వ తేదీ నుండి ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు ఎస్ఏ 2 పరీక్షల నిర్వహణ మరియు రిజల్ట్ డిక్లేర్ చేయుట గురించి ఎండాకాలం దృష్ట్యా పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా తాగునీటి వసతి కల్పించడంపై మిడ్ డే మీల్స్, యుడైస్ ప్లస్, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ మరియు టాయిలెట్స్ నిర్వహణ మొదలగు అంశాల గురించి చర్చించినాను ఈ సందర్భంగా ఎంపీడీవో జి తిరుపతి మాట్లా డుతూ విద్యార్థుల యూనిఫామ్స్ ఎలాంటి పొరపాట్లు లేకుండా కుట్టిం చాలని కోరారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. ఏపీఎం లత మంగేశ్వరి మాట్లాడుతూ మహిళలతో సకాలంలో యూనిఫార్మ్స్ కుట్టించి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ,లక్ష్మీ నారాయన , వెంకట రెడ్డి, ఇంకా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఏపిపిసి చైర్పర్సన్ లు,టైలర్లు, ప్రధానోపాధ్యాయులు రజాక్ మియ ,డి. వెంకటేష్ ఎం. ఐ. ఎస్. కోఆర్డినేటర్, సి. సి. ఓ.కుమార్,సి. ఆర్. పి. లు ఓంకార్ శ్రీమతి రజిత రాజేందర్ తిరుపతి పాల్గొన్నారు.

## 20న సమ్మె సన్నాహక సదస్సు జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 20న జరిగే సమ్మె సన్నాహక సదస్సును జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గూడూరు వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, ఆడేపు శంకర్, మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్, తూళ్ల శంకర్ ఒక సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ మూడవసారి అధికారాన్ని చేపట్టిన అనంతరం మరింత దూకుడుగా కార్మిక ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నాడని, పారిశ్రామిక వేత్తలకు ఊతం ఇచ్చే నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు పూనుకుంటున్నాడని, దేశంలో గల 70శాతం సంపద 5శాతం గల పారిశ్రామికవేత్తల దగ్గర పోగుపడి ఉందని, దీని వలన రైతు, కార్మికుల పరిస్థితులు మరింతగా క్షీణించాయని తెలిపారు. వాలీవాలని జీతాలతో, పెరిగిపోతున్న ధరలతో జీవించడం కష్టంగా మారిందని, అసంఘటిత కార్మికులకు సోషల్ సెక్యూరిటీ కల్పించడానికి వచ్చిన చట్టాలు పిఎఫ్, ఈఎస్ఐలు అమలుకు నోచుకోవడం లేదని, దేశంలో 40 కోట్ల మంది కార్మికులు ఉన్నారని, కానీ ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) కేవలం 7 కోట్ల మంది కార్మికులకు మాత్రమే అమలు జరగడం సిగ్గుచేటని అన్నారు.

## సంబంధాల బలోపేతమే ఏక్ భారత్ శ్రేష్ఠ లక్ష్యం

**- గడ్డం శ్రీనివాస్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడం, వివిధ రాష్ట్రాలలో నివసించే ప్రజల మధ్య పరస్పర సంబంధాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని తెలిపారు. దీంట్లో భాగంగా మన తెలంగాణ విద్యార్థులు హర్యానా రాష్ట్ర భాష, సంస్కృతి, జీవనశైలి, తెలుసుకోవలసి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు చేసిన హర్యానా నృత్యాలు, హర్యానా, తెలుగు భాష సంభాషణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో ఈ బి ఎస్ బి బాధ్యులు రాసూరి రాణి, నర్మద, సుధారాణి, విశాల్, జ్యోష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి వినతి

ఇల్లంతకుంట,ప్రభాతవా



ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామ మత్స పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఏంద్ర నారాయణ, సభ్యులు శేఖర్ సోమవారం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కలిశారు. గ్రామములో ఉన్న పెద్దమ్మ గుడి కాంపౌండ్ వాలు, మహిళా కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు. కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కి మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు మహిళా సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలుగా జ్యోతి


ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వెలిశాల జ్యోతి సోమవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. మండలం లోని కందికట్కూర్ గ్రామానికి చెందిన జ్యోతి పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధ్యక్ష పదవి కట్ట బెట్టారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు వనిత నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా జ్యోతి మాట్లాడుతూ నా పై నమ్మకముతో అప్పగించిన భాద్యతను తప్పక నెరవేర్చుతానని అన్నారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు రాఘవరెడ్డి, ప్రసాద్, అమర్ గౌడ్, విజయ్ గౌడ్, రోషాలు గౌడ్, సంతోష్,లక్ష్మణ్, కొమురయ్య, మల్లయ్య, సరిత, మంజుల తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజాపాలన ధ్యేయం

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



ప్రజలందరి ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం వచ్చింది.ప్రజా సంక్షేమామే ప్రజా పాలన ధ్యేయం అనికేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం రాళ్ళపేట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించారు.దొడ్డు బియ్యం వండుకోడానికి ప్రజలు ఇబ్బంది పడేవారనీ,రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ధనికుడు ఏ బియ్యం తింటున్నాడో పేదవాడు అదే బియ్యాన్ని తినాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని పేర్కొన్నారు.రాష్ట్రంలో సుమారు 45 లక్షల మంది లబ్ధిదారులకు ఇప్పటికే సన్న బియ్యాన్ని అందించామని అన్నారు.గత ప్రభుత్వ పరిపాలన మూలంగా ఆర్థిక పరిస్థితి బాగాలేకున్న ప్రజా పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే కాకుండా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు.50 వేల ఉద్యోగాలు భర్తీ చేయడమే కాక నిరుద్యోగ యువతి యువకులకు రాజీవ్ యువ వికాస్ తీసుకొచ్చామని అన్నారు.గత ఎన్నికల్లో నన్ను కడుపులో పెట్టుకొని అండగా నిలిచిన ఊరు రాళ్ళపేట అందుకే ఈ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో మొదటి ప్రయారిటీ ఇచ్చామని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ భాగస్వామ్యులై కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

వీర్నపల్లి ప్రభాత వార్త



వీర్నపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఎమ్మార్వో ముక్తర్ పాషా, ఏ పి ఎం నర్షయ్య,మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్, డైరెక్టర్లు మదన్,మంజుల కాంతయ్య, పెడతానపెల్లి చంద్రమోళి కలసి వీర్నపల్లి, రంగంపేట, లాల్సింగ్ తండా, జవహర్ లాల్ నాయక్ తండా, వన్పల్లి, శాంతినగర్, భూక్య తండా, బావుసింగ్ నాయక్ తండా, గర్జనపల్లీ గ్రామాలలో ప్రారంభించారు భూక్య సంతోష్ నాయక్, దార్ల తిరుపతి, హమాలీ కార్మికులు, ఐ కే పి సి ఏ లు రైతులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన సంతోష్ నాయక్

వీర్నపల్లి ప్రభాత వార్త



మండలంలోని సీతారాం నాయక్ తండా గ్రామాంలో సోమవారం రోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య దేవేందర్, భూక్య జనార్ధన్, భూక్య చింటు నాయక్,సి సి శ్యామల, మహిళ సంఘం అధ్యక్షురాలు లావణ్య, వి ఓ సరిత లతో కలసి ప్రారంభించారు ఇట్టి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభంలో రమేష్, అజ్మీరా రాజాం, గుగులోతు కిసాన్, బానోత్ భిక్షపతి, బానోత్ సంతోష్, బానోత్ ఇశ్వర్, మంజు మహారాజ్, హంసబాయి, శంకర్ నాయక్, భూక్య అరుణ బాయి, గుగులోతు నీలా బాయి హమాలీ కార్మికులు, రైతులు పాల్గొన్నారు

## రాళ్ళపేటలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో బాగంగా తంగళ్ళపల్లి మండలం రాళ్ళపేట గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందనీ ప్రజలకు వివరించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సిరిసిల్ల వార్త

## రైతులు దళారులను నమ్మవద్దు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుగముల స్వరూప

.తంగళ్ళపల్లి,ప్రభాతవార



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,డైరెక్టర్ లు ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశం,ఏపిఎం చంద్రయ్య,సి.సి విఠల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్,చుక్క శేఖర్,గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు జక్కుల రమ,సంఘం సభ్యులు,గ్రామస్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు

## రేపటి నుంచి పదిర, కొండాపూర్ ఇసుక రీచ్ లు ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రేపటి నుంచి పదిర, కొండాపూర్ ఇసుక రీచ్ లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రీచ్ ల ఏర్పాటు పై అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూపదిర రీచ్ నుంచి ఇసుక రవాణా కోసం అవసరమైన అనుమతులు అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మానేరు నది నూతనంగా గుర్తించిన 6 ఇసుక రీచ్ ల ప్రస్తుత స్థితి గతి పై కలెక్టర్ చర్చించారు. కొండాపూర్ వద్ద ఇసుక కమిటీ సభ్యులు అందించిన నివేదిక ప్రకారం ఒక ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదిర ఇసుక రిచ్ ప్రారంభించిన తర్వాత వెంకటాపూర్ ఇసుక రిచ్ నిలుపు దలకు చర్యలు చేపట్టాలని అన్నారు. కొండాపూర్ పదిర ఇసుక రీచ్ ల ప్రారంభించిన తర్వాత మరోసారి సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. వట్టి మల్ల లో అప్రోచ్ రోడ్ సమస్యపై సంబంధిత మండల తహసిల్దార్ నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. రేపటి నుంచి కొండాపూర్ 1, పదిర ఇసుక రీచ్ ప్రారంభం కావాలని దీనికి సంబంధించిన మంజూరు పత్రాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్.డి.ఓ రాధా భాయి,మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శరిఫుద్దిన్, ప్రోగ్రాం అధికారి టిజిఎండిసి జైపాల్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం
## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 155 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీ ఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## చంద్రప్రభ వాహనంపై రామచంద్రుడు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం రాత్రి శ్రీ సీతారామస్వామి చంద్రప్రభ వాహనంపై ప్రజలకు దర్శనమిచ్చారు. హోమము బలిహారము అనంతరము ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని చంద్రప్రభ వాహనంపై పురవీధుల గుండా పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి మంగళహారతులు సమర్పించి దర్శించుకున్నారు.

## జ్యోతిబాపూలే
## జయంతి కరపత్రం ఆవిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మహాత్మ జ్యోతిబాపూలే 109వ జయంతోత్సవ కార్యక్రమం కరపత్రాన్ని సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని విజయవంతం చేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, మారేపల్లి శ్రీనివాస్, మట్టెల ప్రకాష్, మేకల తిరుపతి, పాక సతీష్, కొలిపాక శంకర్, ఉప్పు శ్రీనివాస్, సొల్లు బాబు, సునీత, కొలిపాక సమ్మయ్య, సందేల వెంకన్న, ఆలేటి రవీందర్, ఆకుల సదానందం, రొంటాల సుమన్, బుర్ర కుమార్, ఎర్రబొజ్జ నారాయణ, చిలుకమారి శ్రీనివాస్, రామ్ సారయ్య, బండారి శ్రీనివాస్, కొలిపాక సారయ్య, అప్సర్, మొలుగూరి కొమురయ్య, సాదుల రవీందర్, గోస్కుల మధుకర్, దాట్ల ప్రభాకర్, నడిగోటి రమేష్, కల్వల మల్లయ్య, కామెర లక్ష్మణ్, రాజేష్, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల నేతన్నల సమస్యలపై ప్రభుత్వం నిరక్ష్య వైఖరి విడనాడాలి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు
## స్కైలాబ్ బాబు డిమాండ్

సిరిసిల్ల టౌన్



ప్రభుత్వ చీరలకు సంబంధించి పవర్లూమ్ , వార్పిన్ , వైపని కార్మికులకు మెరుగైన వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వమే కూలి నిర్ణయించి ఇతర సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ చౌక్ వద్ద 24 గంటలు నేతన్నల దీక్ష నిర్వహించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిరిసిల్లలో నేతన్నలు గత 7 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని మండి పడ్డారు . నేతన్నలు చేస్తున్న సమ్మె పోరాటానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారుసిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యల నేపథ్యంలో ఉపాధి కల్పించి మెరుగైన వేతనాలు అందించాలని సిఐటియు ఆధ్వర్యంలో



చేపట్టిన అనేక ఆందోళన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి బతుకమ్మ చీరల స్థానంలో మహిళా స్వశక్తి సంఘాల చీరల ఆర్డర్ ను ఇవ్వడం జరిగిందని యజమానులకు కూలి నిర్ణయించి కార్మికులకు కూలి నిర్ణయించకుండా అన్యాయం చేయడం సరికాదన్నారు...ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు సిరిసిల్లలో నేతన్నలను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి 15 నెలలు అవుతున్న ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం , చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు వెంటనే స్పందించి సిరిసిల్లాలో నేతన్నల సమస్యలు , డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి , బీఎస్పీ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరుకాల రమేష్ , వివిధ ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈరోజు 24 గంటలు నేతన్న దీక్షలో కోడం రమణ , సిరిమల్ల సత్యం , కుమ్మరి కుంట కిషన్ , నక్క దేవదాస్ , ఉడుత రవి , ఎలిగేటి శ్రీనివాస్ , గుండు రమేష్ , బూట్ల వెంకటేశ్వర్లు , అవధూత హరిదాస్ , బాస శ్రీధర్ , మేకల బాలరాజు , కస్తూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో సోమవారము రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. మండల పరిధిలోని శ్రీగాధ, కోళ్ల మద్ది దేశాయిపేట, నర్మాల గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు యండి హమీద్ గారి ఆధ్వర్యంలో ముందుగా మహాత్మా గాంధీ, ఇందిరాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్రను కొనసాగించారు. సందర్భంగా మాట్లాడుతూఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో తెల్లదొరల నుండి అహింస పద్ధతిలో పోరాడి స్వాతంత్రం అందించిన మహాత్మా గాంధీ మనందరికీ స్ఫూర్తి ప్రధాతని అభివర్ణించారు. భారతదేశ ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా ఉండడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి మనకు అందించాలన్నారు. కనీ ఈరోజు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా అధికార బీజేపీ పార్టీ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. భారతదేశానికి పవిత్ర గ్రంథం లాంటి రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకునే బాధ్యత భారతదేశపు ప్రతి పౌరునిపై ఉంటుందని పాదయాత్ర ద్వారా వివరించారు. ఆనాడు సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకై దేశ వ్యాప్తంగా



మహాత్మా గాంధీ ఆశయాలను నెరవేసే దిశగా జై బాపు, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఇబ్బంది కలగకుండా రాజ్యాంగ పరిరక్షణకు యువత ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంఘం అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, డైరెక్టర్లు రాజం బాల్రెడ్డి, భూక్య విట్టల్, అజాం, గంగి స్వామి, ఎడబోయిన ప్రభాకర్, గరిగంటి రాజనర్సు, పంతం సురేష్, గౌరీ శంకర్ లతోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల నాయకులు పెద్ద ఎత్తున

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**- ఒక్కొ వ్యక్తికి 6 కిలోల చొప్పన సన్న బియ్యం ఇందుకు నిదర్శనం**

**- మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్**

ముత్తారం, ప్రభాతవార్త.

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో మరెతర రాష్ట్రంలో లేని విధంగా రేషన్ కార్డులో ఉన్న ప్రతి లబ్ధిదారునికి 6 కిలోల చొప్పన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం అందించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చిందని, ప్రధానంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని అన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీలో పరిమితి పెంపు, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇలా అనేక పథకాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని అన్నారు.

## నేత్రదాత చంద్రయ్య సంస్మరణ సభ.

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత మంద.చంద్రయ్య సంస్మరణ సభను వారి స్వగృహం లో సోమవారం సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు కూతురు సుజాత అల్లుడు కృష్ణ కు అభినందన పత్రం మరియు .లి.జు.శి.సర్టిఫికెట్ అందజేసి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో క్యాతం మల్లేశం, మెరుగు.సారంగం బైరి వినోద్ పాల్గొన్నారు. సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్ ప్రచార కార్యదర్శి వాసు అభినందనలు తెలిపారు.



# కరీంనగర్ వార్త

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు
### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:

ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.



ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 881 మంది పరీక్ష రాస్తు న్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 421 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాల న్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా జీ.వి.ఆర్ జన్మదిన వేడుకలు

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, గడ్డం నాగరాజు.

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మానకొండూరు నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు,



తమ అభిమాన నాయకుడిని బిఆర్ఎస్ నాయకులు భారీ గజమాలతో సత్కరించి, పూల బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని రామకృష్ణారావుతో కేక్ కోయించి, మిఠాయిలు పంపిణీ చేసి నాయకులు,కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు,మాజీ జడ్పీటీసీ తాళ్ల పెల్లి శేఖర్ గౌడ్, మానకొండూరు సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, ఊటూరు సొసైటీ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్ కుమార్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సిద్ధం వేణు, పిట్టల మధు,గుర్రం కిరణ్ గౌడ్,పున్నం మల్లయ్య, కోట శ్రీశైలం, పురం అనిల్, గుర్రం కిరణ్, దండ బోయిన శేఖర్, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, సందీప్, రఘు తదితరులు ఉన్నారు

## మండలంలో
## ఆరోవ రోజు కాంగ్రెస్ పాదయాత్ర..

మానకొండూర్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని కొండపలకల, గంగిపల్లి, బంజరుపల్లి, వన్నారం గ్రామాలలో కొనసాగింది. ఆయా గ్రామాల నేతల ఆధ్వర్యంలో పాదయాత్రకు గణస్వాగతం పలికారు.



ముందుగా కొండపలకల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల అధ్యక్షులు రవీంద్ర చారి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి తో పాటు గ్రామాల అధ్యక్షులు మండల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం చాలా గొప్పదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి గొప్ప నేత అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షులు దూలం దేవేంద్ర,విరస్వామి, మండల కాంగ్రెస్ నాయకులు కోంద్ర సురేష్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, కనకం అశోక్, రాజయ్య, తోట శ్రీనివాస్, మల్లికార్జున్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, డి. శ్రీనివాస్ రెడ్డి, మాడ తిరుపతిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని పేద ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి అర్హులైన పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే దృక్పథంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని అర్హులైన పేద ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ అన్నారు. ప్రభుత్వాలు ఎన్నో ఏండ్ల నుండి పేద ప్రజల ప్రయోజనంను దృష్టిలో పెట్టుకోని, చౌక ధరల దుకాణములు నెలకొల్పి వాటి ద్వారా అర్హులైన పేదలకు బియ్యము పంపిణి చేస్తున్న విషయం మనందరికి తెలిసిందే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, బారి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈనెల మొదటి తారీకు నాడు రాష్ట్రంలో అర్హులైన పేదలకు సన్న బియ్యము తినిపించాలనే ఒక సదుద్దేశ్యముతో సన్న బియ్యము పంపిణి కార్యక్రమంను ప్రారంభించారని కొనియాడారు. వీటిని పేద ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ఆహార పాకెట్స్ పంపిణి.....

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి. వి రామకృష్ణ రావు జన్మదినం పురస్కరించుకొని తిమ్మాపూర్ మండల బిఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సుదగోని న సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పోరండ్ల గ్రామం లో ఇటుక బట్టి కార్మికుల పిల్లల మధ్య కేకు కోసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలు అందరికి ఆహార ప్యాకెట్లు,మంచి నీళ్ల బాటిల్స్ అందజేశారు. ఈ సందర్బంగా సదయ్య కు ఇటుక బట్టి కూలీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తపల్లిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఏఐసిసి, టిపిసిసి అధ్యక్షుల పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా 17, 18, 19, 20వ వార్డులలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, కరీంనగర్ కార్పొరేటర్ అశోక్ రావు, పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ దేశిని కోటి, మాజీ కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, బొంగోని వీరయ్య గౌడ్, దేశిని సదానందం, దిడ్డి రాము, రావికంటి రాజు, శ్రీహరి, పిట్టల రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, వార్డు అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితర అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మానకొండూరులో ఆర్టీసీ బస్టాండ్ వద్ద షెల్టర్లు ఏర్పాటు చేయండి.

### ఆర్టీసీ డిపో ఆర్ఎం కు కాంగ్రెస్ నేతల వినతి..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద షెల్టర్ లేక పలు గ్రామాల ప్రయాణికులు, విద్యార్థులు, రైతులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సోమవారం కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు డి. శ్రీనివాసరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, మండల కిషన్ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్, మండల కాంగ్రెస్ నేతలు ప్రేమ్ కుమార్, బుర్ర శ్రీధర్ గౌడ్ కరీంనగర్ ఆర్టీసీ ఆర్ఎం కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి రోజు వందలాదిమంది వారి పని నిమిత్తం మానకొండూరు కేంద్రానికి వచ్చి వెళ్తుంటారు. మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద, తూర్పు దర్వాజా వద్ద బస్టాండ్ షెల్టర్ లేకపోవడంతో ఎండలోనే నిలబడవలసి వస్తుందని ప్రయాణికుల ఇబ్బందులను ఆర్టీసీ అధికారులు దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో రెండు చోట్ల షెల్టర్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

## -- వొడితల ప్రణవ్

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

భారత రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. జై బాపు, జైభీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని దేశాయి పల్లి, మల్లారెడ్డి పల్లి, ఘన్ముకుల, మల్లన్నపల్లి, బ్రాహ్మణ పల్లి గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జరిగింది. దేశాయిపల్లి, మల్లారెడ్డి పల్లి గ్రామాల్లో జరిగిన పాదయాత్రకు ప్రణవ్ హాజరు కాగా సీనియర్ నేతలు నల్ల కొండాల్ రెడ్డి, ఎల్లారెడ్డి లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజకీయ మనుగడ కోసం రాజ్యాంగ రిజర్వేషన్లతో, పదవులతో అధికారానికి వచ్చిన మోడీ, అమిత్ షా లాంటి వాళ్ళు పార్లమెంట్ రాజ్యాంగాన్ని అవమాన పరిచినందున రాజ్యాంగాన్ని రక్షించుకోడంతో పాటు దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీతో రాజ్యాంగం రచించిన అంబేద్కర్ దేశ వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి అవగాహన కల్పించేందుకు అధిష్టానం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేతలు చినాల ఐలయ్య, సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, యువ నాయకుడు రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు రషీద్, సునీల్, శ్రీపతి రెడ్డి, మండల గట్టయ్య, సమ్మి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, నేతలు సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్, మద్దుల ప్రశాంత్ తో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మర్రిపల్లిగూడెంలో చేపల చెరువును పరిశీలించిన ఎంపిడివో బాబు

<u>కమలాపూర్, ప్రభాత వార్త:</u>

మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం రాముల కుంటలో ఉపాధి హామీ కూలీలతో మత్స్యకారుల కోసం నూతనంగా నిర్మిస్తున్న చేపల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధి హామీ కూలీలందరూ తప్పనిసరిగా ప్రతిరోజు 307 రూపాయలు వేతనం పడే విధంగా ఉపాధి హామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట వేతనం రోజుకు 307 రూపాయలు గిట్టుబాటు అయ్యే విధంగా ప్రతి ఉపాధి హామీ కూలి పని చేయడం వలన ఆ కుటుంబానికి వంద రోజులకు గాను 30,700 సంపాదించుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున ఉపాధి హామీ పని చేసే ప్రతి కూలీ కూడా రోజుకు 307 రూపాయలు సంపాదించుకునే విధంగా ఉపాధి హామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారము పని చేయాలని సూచించారు. ఈ సందర్శనలో ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సౌకర్యము, నీడ సౌకర్యము ఏర్పాటు చేసినటువంటి పంచాయితీ కార్యదర్శి శరత్ ను అభినందించారు. ఇదే విధంగా ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు నడిచే చోట పంచాయితీ కార్యదర్శులు విధిగా నీడ, మంచినీటి సౌకర్యము తో పాటు ప్రథమ చికిత్స సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాలని ఎంపిడివో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



# విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణి

<u>జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:</u>

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని మాచనపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో 6,7,8 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కెల్, విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని, విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని అన్నారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సందీప్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, బండ రజిని రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే మా ప్రభుత్వ ధ్యేయం

## -- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:</u>

పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేసి వారి కళ్ళల్లో ఆనందం చూడడమే మా ప్రభుత్వ ధ్యేయమని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ లోని 13వ వార్డులో అర్హులందరికి అందిస్తుందని అన్నారు. ప్రజలకు సన్నబియ్యం ఇస్తుండడంతో వారు తమ కుటుంబంతో ఆనందంగా గడుపుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంతోషమే ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని, ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యంతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని, ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్దిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు రేషన్ షాపులో సన్నబియ్యం కోసం పోటీ పడుతున్నారని, ఈ పథకం ప్రవేశపెట్టిన వారం రోజులలోపే 95 శాతం మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఉచిత సన్నబియ్యం కొనసాగుతుందని, దేశ చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటూ సంక్షేమ పథకాలైన సన్నబియ్యం, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, రూ. 500 కే సిలండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డు లబ్దిదారులకు నెలకు 2500 వరకు ఆదా జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్యం ఇచ్చిన శ్రీవాణి మాట్లాడుతూ... మా ఇంటికి ప్రణవ్ బాబు వచ్చి భోజనం చేయడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, సొల్లు బాబు, యేముల పుష్పలత, కాజీపేట శ్రీనివాస్, సుగుణాకర్ రెడ్డి, చందమల్ల బాబు, చందమల్ల నరేష్, తిరుపతి, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



# అభివృద్ధి కార్యక్రమాలు, అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

## -- మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్

<u>కమలాపూర్, ప్రభాత వార్త:</u>

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ని కలిశారు. ఈ



సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రం సమర్పించారు. అదే సమయంలో మండల కేంద్రంలో జరుగుతున్న కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల దురాక్రమణ, గుండేడు, పంగిడిపల్లి గ్రామాలలో అక్రమ మైనింగ్ దందా, మండలంలోని పలు వాగుల నుండి అక్రమ ఇసుక రవాణా తదితర అంశాలను జిల్లా కలెక్టర్ కి వివరించారు. వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కమలాపూర్ మండలంలో 450 డబుల్ బెడ్ రూమ్ గృహముల పెండింగ్ పనిని త్వరితగతిన పూర్తి చేయించి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని కోరారు.

# రైలు ప్రమాదంలో మహిళ మృతి

<u>జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:</u>

ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో ప్రతిభ రమేష్ గజ్ (46) అనే మహిళ మృతి చెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. రాజురా మహారాష్ట్ర తన భర్త రమేష్ కొండ్ గజ్బే, కూతురు సాక్షి, తమ్ముడు విలాస్ లతో బల్లార్షా నుండి సికింద్రాబాద్ కి దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైల్ లో వైద్యం కొరకు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో జమ్మికుంట రైల్వే స్టేషన్ లో బహుశా అట్టి ట్రైన్ నుండి ప్రమాదవశత్తుగా కింద పడగా మృతి చెంది ఉండవచ్చునని ఆయన తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుర్లు కలరు. ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జ్యోతిబాపూలే జయంతోత్సవ కమిటి అధ్యక్షులుగా చంద్రశేఖర్

<u>హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:</u>

హుజురాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతోత్సవ కమిటి అధ్యక్షులుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇప్పలపల్లి చంద్రశేఖర్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తులసి లక్ష్మణమూర్తి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 11న హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రక్కన సామాజిక సంస్కర్త, మేధావి, రచయిత, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జయంతికి ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# రామగుండం గురుకులంను సందర్శించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండంలోని సామాజిక, సంక్షేమ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పరిసరాలను, తరగతి గదులను, హాస్టల్‌ను, వంట గదిని, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థుల జీవన నిబద్ధత, ఆహార వసతి, తరగతుల నిర్వహణ, హాస్టల్ పరిపాలన తదితర అంశాలపై నేరుగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో కలిసి ఈ సందర్భంగా భోజనం చేసి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు గురుకులాల్లో మెరుగైన విద్య, నాణ్యమైన ఆహారం, సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని, విద్యార్థులు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులున్నారు.

# మోడీ ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రమాదకరంగా మారింది

### కుల మతాలతో రాజకీయం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

మోడీ ప్రభుత్వంలో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడింది పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే మండలంలోని ఐత్రాజ్ పల్లెలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి భూపతిపూర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 70 ఏళ్ల చరిత్ర గల రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం మార్చడానికి ప్రయత్నాలు చేస్తుందని, కుల మతాలతో రాజకీయాలు చేస్తూ రిజర్వేషన్లను రద్దు పేరిట రాజకీయాలు చేస్తూ ఓట్లు ప్రజలకు దండుకోవడమే పనిగా పెట్టుకుందని అన్నారు. ఉపాధి హామీ పథకం లేక గ్రామాల్లో కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మహిళలకు జీరో ఖాతాలో 15 లక్షలు వేస్తానని మోడీ మహిళలను మోసం చేశారని అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని భావితరాలకు అందించేందుకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మిస్తే పట్టి రాజ్యాంగాన్ని మోడీ తూర్పు పొడిచే విధంగా చేస్తున్నారన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రెండు నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. బిజెపిని గద్దె దించే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విధంగా ప్రతి ఒక్కరు




ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాదయాత్రలో ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాశరావు, ఈర్ల స్వరూప సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, చిలుక సతీష్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీస్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని 13 గ్రామ పంచాయతీల ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఎంపీడీవో పద్మజ, ఎంపీ ఓ అనిల్ రెడ్డి లకు సమ్మె నోటీసు అందించారు. గత ఆరు నెలల జీతం రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, తమ వేతనాలను అందించాలని అన్నారు. 2025 26!! ఆర్థిక సంవత్సర బడ్జెట్లో తమ కోసం నిధులను కేటాయించకపోవడం ప్రభుత్వంపై కార్మికులు మండిపడుతున్నారు. జీవో నెంబర్ 51 ని సవరించాలని, పంచాయతీ సిబ్బందికి ఈఎస్ఐ పిఎఫ్ పద్ధతుల ఐదు లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, తక్షణమే తమ జీతాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సంపత్, ఆసంపల్లి బానయ్య, భాస్కర్, చంద్రమౌళి, నరసింగం, ప్రశాంత్, ఆంజనేయులు, హనుమయ్య కార్మికులు ఉన్నారు.

## విజయవంతంగా బోర్డు 5వ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి బోర్డు 5వ సమావేశం విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో 5వ సమావేశాన్ని రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శి శ్యాం సుందర్ జాజు, సభ్యులు ఎస్.నర్సింహా రెడ్డి, యర్రం పిచ్చి రెడ్డి, ఎండి.యూసుఫ్, కె.శ్రీనివాస్ రెడ్డి, నాథెట్ల రాజు ముదిరాజ్, ప్రొఫెసర్ సి.రవి, బసాని చంద్రప్రకాష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా అన్‌స్కిల్డ్ వర్కర్స్ కనీస వేతనాలను 1948 మినిమం వేతనాల చట్టంలోని డాక్టర్ ఐక్రాయిడ్ ఫార్ములా ప్రకారం లెక్కించాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ ఫార్ములా ప్రకారం క్రింది ఐదు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కోసం వేతనాలను లెక్కించి, తదుపరి బోర్డు సమావేశంలో వాటిని పరిశీలించనున్నారు.

## ఆక్రమణకు గురైన తన ఇంటి స్థలాన్ని తిరిగి ఇప్పించాలని ప్రజావాణి లో దరఖాస్తు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో తన చెల్లెలు ఇల్లు నిర్మించమని ఓ ఇంజనీరు కు ఇవ్వగా మా చెల్లి మృతి చెందిన తర్వాత అక్రమ డాక్యుమెంట్లు సృష్టించి అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా సోమవారం ఒ డ్డేపల్లి సుందరమ్మ ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళ్తే ధరూర్ గ్రామ శివారులో సర్వేనెం. 25/ఆ లో ప్లాట్ నెంబర్ 4, 193.50 చదరపు గజముల భూమిని కొనుగోలు చేసిన ఒడ్డేపెల్లి వరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు దాసరి మహేందర్ సివిల్ ఇంజనీర్ రూ॥లు 10 లక్షలు ఇవ్వడంతో దానికి గాను రెండు స్లాబులు వేయించిన ఇంజనీర్ అనుకోకుండా ఇల్లు పూర్తి కాకముందే ఒడ్డేపెల్లి వరమ్మ మరణించడంతో పెళ్లి కానీ ఆమెకి ఒడ్డెపెల్లి మాధుర్యం ఒడ్డెపెల్లి సుందరమ్మ సోదరీమణులు కోర్టు జడ్జిమెంట్ ద్వారా వారసులు కాగా ఇంజనీర్ మహేందర్ నకిలీ డాక్యుమెంట్ నెం. 8091/2023 తేది 02.12.2023 ద్వారా చనిపోయిన తన చెల్లెలుకు కూతురు ఉన్నట్లుగా సృష్టించి మా చెల్లెకు సంబంధించిన మా ఆధీనములోని ఇల్లుకు మహేందర్ ఉల్లెంగుల చిన్న బావులు తండ్రి పోషన్న నివాసం గంగసముద్రం గ్రామము బీర్పూర్ మండలము పేరున నకిలీ డాక్యుమెంట్ సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించడం కాకుండా ఇంజనీర్ మహేందర్ ప్రోద్బలం తో ప్రతిరోజు మా ఇంటికి వస్తూ ఉల్లెంగుల చిన్న బావులు కొంతమంది గుండాలను తీసుకు వచ్చి నానా బూతులు తిడుతూ బెదిరిస్తున్నారని తమకు తగు న్యాయం చేయవలసిందిగా ప్రజావాణిలో కోరడం జరిగింది.

## ఆరోగ్యం పట్ల ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు తమ యొక్క వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని డా.సరోజ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం తీసుకునే ఆహారం మూలంగా వ్యాధుల వ్యాప్తి చెందుతున్నాయన్నారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు శరీరాన్ని శుద్ధి చేసుకుంటూ నడవటం, యోగాసనాలు వేయడంతో పాటు అప్పుడప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఇబ్బందులు తప్పవన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఎమ్మెల్యేకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు మాజీ సర్పంచ్ అర్షనపల్లి మల్లేశ్వరీ శ్రీనివాస్ గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం కలిసి లింగాపూర్ గ్రామాన్ని రామగుండం కార్పొరేషన్‌లో విలీనం చేయకుండా నూతనంగా ఏర్పడిన అంతర్గాం రూరల్ మండలంలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరికిల్ల పద్మ, శంకరయ్య, కందుల సత్తయ్య, అర్షనపల్లి రాజు, నిమ్మరాజుల సాగర్, రాజయ్య, విజయమ్మ, పద్మ, అర్షనపల్లి శ్రీకాంత్ తదితరులున్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ ఉత్సవాల చైర్మన్‌గా కవ్వంపల్లి

ప్రభాత వార్త ఎలిగేడు:



ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంత్యోత్సవ కమిటీని సోమవారం ఎలిగేడు దళిత సంఘాల ఆధ్వర్యంలో సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు జయంత్యోత్సవ కమిటీ చైర్మన్ గా కవ్వంపల్లి చంద్రయ్య వైస్ చైర్మన్లుగా ఇరుగురాల సదానందం మల్లారపు మహేందర్ జనరల్ సెక్రెటరీగా జిల్లి రమేష్ కార్యదర్శిగా సర్వేశం జాయింట్ సెక్రెటరీగా ఆసంపల్లి శంకర్ ప్రచార కార్యదర్శిగా కంపెల్లి రమేష్ అసెంబ్లీ శ్రీనివాస్ రాచర్ల అనిల్ కప్పల సాయిలు చెవుల అజయ్ కార్యవర్గ సభ్యులుగా పొన్నాల మనోజ్ ఇరుగురాల సచిన్ బొమ్మ ఓం ప్రకాష్ బద్దూరి శ్రీనివాస్ న్యాతరి శంకర్ లను ఎన్నుకోన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## బిజెపి నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలి

### దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** బిజెపి నాయకులు సన్న బియ్యం పంపిణీ పై సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఒక్కసారి ఆ నాయకులు ఆత్మ విమర్శన చేసుకుంటే మంచిదని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు హైదరాబాదులోని గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు బిజెపి నాయకులు సన్న బియ్యం పంపిణీ తెలంగాణ రాష్ట్రంలో చేయడంతో వారు మా వాటా ఇంత మీ వాటా ఇంతఅని అంటున్నారని వారిని నేనొక్కటే సూటిగా ప్రశ్న అడుగుతున్నానని అన్నారు దేశంలో 21 రాష్ట్రాలు ఎనిమిది కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయని వీటిలో ఎక్కడైనా సన్నబియ్యాన్ని పంపిణీ చేశారా అని ప్రశ్నించారు దాదాపుగా రాష్ట్రంలో 17 నుండి 18 రాష్ట్రాలలో బిజెపి దాని అనుబంధ ప్రభుత్వాలే కొన సాగుతున్నాయని ఆ రాష్ట్రాలలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారా అని అన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రాష్ట్రం గుజరాత్లో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారా అని అన్నారు బిజెపి పాలిత ప్రాంతాలలో కూడా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం లేదని దేశంలోనే కేవలం తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పంపిణీ చేస్తున్నారని అన్నారు బిజెపి నాయకులు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని సూచించారు

# చొప్పదండి వార్త

## .గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా పెరుమాండ్ల పరుశరాములు గౌడ్

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం అధ్యక్షులుగా పెరుమండ్ల పరశురాములు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా బుర్ర మనోజ్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా బుర్ర దినేష్ గౌడ్ కోశాధికారి కైరే అజయ్ గౌడ్.. ప్రచార కార్యదర్శి పెరు మండ్ల అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బత్తిని గోపి గౌడ్. పెరుమండ్ల మహేష్ గౌడ్.. పెరుమల్ల లక్ష్మణ్ గౌడ్.. సభ్యులు బొడిగ చంద్రశేఖర్ గౌడ్. పెరుమండ్ల రవి గౌడ్.. పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ.బూరుగు హరీష్ గౌడ్. బొడిగ శ్రీధర్ గౌడ్ పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్. బిసవేణి సాయి చంద్ర గౌడ్ పెనుమండ్ల రాములు గౌడ్ . పెనుమండ్ల తిరుపతి గౌడ్. బొడిగ సందీప్ గౌడ్. సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## గుమ్లాపూర్ లో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

చొప్పదండి ప్రభాతవార్త,

మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి ఇంచార్జి పత్తి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ అమిత్ షా తో సహ బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లుగా ఉందన్నారు. నిరంకుశ పాలన వైఖరికి నిరసనగా అలాగే మహాత్మగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పాటు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ పాదయాత్ర ద్వారా దేశ ప్రజలను జాగృతం చేసి వారిని చైతన్యవంతం చేయడానికి పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో




కాంగ్రెస్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు తిరుపతి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్ కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణానికి చెందిన ఎన్నం శంకర్ జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం పొందగాఆయన మిత్ర బృందం అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. మిత్రుడు గత కొంతకాలంగా ఎంతో కష్టపడి చదివి ఈ ఉద్యోగం సాధించడం పట్ల వారి కుటుంబ సభ్యులు మిత్రబృందం ఆనందాన్ని వ్యక్తం చేసారు. తను ఈ ఉద్యోగం సాధించడానికి అన్న దమ్ములు కుటుంబ సభ్యుల ప్రోద్బలంతో నే ఈ విజయం సాధ్యమైందని ఎన్నం శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దండె సత్యానందం, చేపూరి సత్య నారాయణ,



ఎన్నం మునిందర్, కత్తి రమేష్, దండే లింగన్న, దండెక్రిష్ణ, దండే రాజ శేఖర్, బత్తిని ప్రశాంత్, పొన్నం శ్రీనివాస్, గుర్రం సమర్ రెడ్డి, ఒల్లాల హరీష్, అనుమాండ్ల సత్యం, మంచికట్ల మల్లేశ్, కాసనగొట్టు సంతోష్, గుండేటి శివశంకర్, పిట్టల కిరణ్, ఎన్నం చంద్రమౌళి పాల్గొన్నారు

## గురుకుల కళాశాలలో వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి ఎంఎల్ హెచ్ శిరీష ఏఎన్ఎం లక్ష్మి స్టాఫ్ నర్స్ స్వాతి ఆశా వర్కర్ పద్మ స్వరూప తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు నిరంతర విద్యుత్ అందిస్తాం

### ఎస్ ఈ సాలియ నాయక్



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** వేసవికాలంలో జగిత్యాల జిల్లా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ కృషి చేస్తుందని జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ ఈ సాలియా నాయక్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని టౌన్2 సెక్షన్ పరిధిలోని విద్యానగర్ రామాలయం ఎదురుగా డిటి ఆర్ 21 కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ 100 కెవిఏ నుండి 160 కెవిఏ లోడ్ గా అప్ గ్రేడ్ చేసిన నేపథ్యంలో ఎస్ ఈ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం అధిక లోడ్ వాడుతున్న నేపథ్యంలో లోడును అధిక మించేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లావ్యాప్తంగా కూడా ట్రాన్స్ఫార్మర్లను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఈలు రాజిరెడ్డి,గంగారాం,రవీందర్,ఏడీఈ జవహర్ లాల్,ఏఈ సంతోష్ కుమార్,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ సత్యసాయి సేవా సమితి, పేద యువతి పెళ్ళికి చేయూత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో నిరుపేద యువతికి పెళ్లికి సంబంధించిన సామాగ్రి అంద జేశారు. సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన "రాజారపు మహేష్ సుజాత" కూతురు "చందన"అనే పేద యువతి వివాహం నిశ్చయం అయ్యింది. వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు శ్రీ కొత్త ప్రతాప్ సంధ్యారాణి గార్ల ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు 15,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25 కిలోల బియ్యం ను సోమవారం అందచేయడం జరిగింది. భక్తులు శ్రీ కొత్త ప్రతాప్ సంధ్యారాణి గారు వారి 50 వ పెళ్ళిరోజు జరుపుకుంటున్న (గోల్డెన్ జూబిలీ) ఈ సంవత్సరంలో 9 మంది బీద అమ్మాయిలకు సహకరించడానికి ముందుకు వచ్చారు, ఇలాంటి గొప్ప సంకల్పాన్ని చేసుకొని పేదలకు అండగా నిలుస్తున్న వీరిని సంస్థ తరపున స్వామివారి కానుకతో చిరు సత్కారం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ , వంగల లక్ష్మీనారాయణ, పిప్పరి ఆంజనేయులు , మరియు మహిళా సభ్యులు చిటుమల్ల జయశ్రీ , బట్టు శ్రీలత, తొగిటి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన పోలీసులను అభినందించిన సీఐ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న కాని స్టేబుల్ పరశు రాములు, రవీందర్లు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందడంతో చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ ఎస్ ఐ మామి డాల సురేందర్ లు ప్రత్యేకంగా అభి నందించారు. ఈ మేరకుచొప్పదండి సిఐ ఎస్సై చేతుల మీదుగా పదోన్నతి తీసుకున్నారు.పరశురాములు మెదక్ జిల్లాకి బదిలీ కాగా రవీందర్ కామారెడ్డి జిల్లాకి బదిలీ అయ్యారు.పదోన్నతి పొందిన వారిని సిఐ ఎస్ఐ, సిబ్బంది అభినందించిశుభాకాంక్షలు తెలిపారు.

# పేదల కళ్లలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.



పేదల కళ్లలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం జై సేవాలాల్ తండాకు చెందిన సన్న బియ్యం లబ్ధిదారుడు ఇస్లావత్ మధూకర్ కుటుంబ సభ్యులతో కలిసి వారి ఇంట్లో ప్రభుత్వ విప్ భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చేర్చకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింపజేసిందని అన్నారు. ఆనాడు స్వతంత్రం వచ్చిన తొలి నాళ్లలో 15వేల గ్రామాల్లో మాత్రమే కరెంట్ సదుపాయం ఉండగా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు ప్రతి ఇంటికి కరెంట్‌ను అందించడం జరిగిందని అన్నారు. గతంలో రోడ్డెక్కితే గానీ రైతన్నకి నీటిని విడుదల చేసే పరిస్థితి ఉండని, కానీ ప్రజా ప్రభుత్వంలో రైతులు అడగకముందే నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని, నేడు దేశ వ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రతో ప్రారంభమయ్యాయని అన్నారు. మన దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మ గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు.

# వేములవాడ వార్త

## వేములవాడ రాజన్న ఆలయ ఈవోకు ఘన సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రామనవమి ఉత్సవాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఆలయ ఉద్యోగుల యూనియన్ తరుపున ఆలయ ఈవో కె.వినోద్‌కు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఒలు జయకుమారి, శ్రవణ్ కుమార్, అశోక్, పర్యవేక్షకులు వరి నరసయ్య, శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్‌లు పురాణం వంశీ, బొడుసు మహేష్, లత దేవి, మమతతోపాటు ప్రధాన అర్చకులు మామిడిపల్లి రాములు, చంద్రగిరి శరత్, గోపన్నగారి రఘు గౌతమ్, కూరగాయల శ్రీనివాస్, సుశీల, పెంట శ్రీనివాస్ తదితరులున్నారు.

## అంగన్‌వాడీలో చిన్నారులకు కంటి పరీక్షలు



కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సోమవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బ్లైండ్ నెస్ ప్రివెన్షన్ వీక్ అంధత్వ నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోని 6 నెలల నుంచి 6 ఏళ్ల లోపు పిల్లలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఏమైనా లోపాలు గుర్తించిన పిల్లలకు మందులు అందజేస్తామని, ఎక్కువ ఇబ్బంది పడే విద్యార్థులకు ప్రభుత్వ దావాఖానాల్లో వైద్యం అందిస్తామని, ధర్మారం గ్రామంలోని అన్ని సెంటర్లు 138 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కనకమ్మ, అంగన్‌వాడీలు జొన్నల అరుణ, వెలిశాల రమాదేవి, నేరెళ్ల చంద్రకళ తదితరులున్నారు.

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

- స్వామివారిని దర్శించుకున్న 25వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 30వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ లకు స్థల పరిశీలన

చందుర్తి ఏప్రిల్ 7 ప్రభాత వార్త:

చందుర్తి మండలంలో నర్సింగాపూర్, ఎన్గల్, లింగంపేట గ్రామాల్లో నూతనంగా ఏర్పాటుచేసే విద్యుత్ సబ్స్టేషన్ ల కు సోమవారం తాహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఐ లు శ్రీనివాస్, మహేందర్, సర్వేయర్ స్థల పరిశీలన చేశారు, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం యుద్ధ ప్రాతిపదికన స్థల పరిశీలన చేపట్టాలని ఆదేశాలు రావడంతో గ్రామాల్లో స్థల పరిశీలన చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి ఏప్రిల్ 7 ప్రభాతవార్త:

రుద్రంగి 33కేవీ ఫీడర్ (మరమ్మతులు) మైంటెనెన్సు ఉన్నందున మల్యాల సబ్ స్టేషన్ పరిధిలోని మల్యాల,చెరువుకుంటపల్లి లో మంగళవారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 02 :00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని చందుర్తి సెస్ ఏఈ మహేష్ తెలిపారు.

## అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు వి.తిరుపతి, టి.శేఖర్, వి.తిరుపతి, గణేష్, చందులు సోమవారం వినతి అందజేశారు. అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని గతంలో చాలా సార్లు ఫిర్యాదు చేశామని, అక్టోబర్ 21, 2024న మండల ఎంపిఓ గ్రామ పంచాయతీకి వచ్చి వెంచర్‌పై నివేదిక ఇచ్చారని, అందులో సైన్ బోర్డు పెట్టడం జరిగిందని, కానీ ఇప్పటికీ రెండు సార్లు ఆ సైన్ బోర్డ్‌ను తొలగించి, ప్లాట్లు కొత్తగా చేసి అమ్ముతున్నారని, ఇందులో రెండు ఎకరాల అసైన్డ్ భూమి కూడా ఉందని, అది కూడా వెంచర్ చేస్తున్నారని, గ్రామానికి రావాల్సిన వాటా 1ఎకరం 08గుంటలు, రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి ఇప్పించాలని కోరారు.

## విజయవంతంగా బోర్డు 5వ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి బోర్డు 5వ సమావేశం విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో 5వ సమావేశాన్ని రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శి శ్యాం సుందర్ జాజు, సభ్యులు ఎస్.నర్సింహా రెడ్డి, యర్రం పిచ్చి రెడ్డి, ఎండి.యూసుఫ్, కె.శ్రీనివాస్ రెడ్డి, నాథెట్ల రాజు ముదిరాజ్, ప్రొఫెసర్ సి.రవి, బసాని చంద్రప్రకాష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా అన్‌స్కిల్డ్ వర్కర్స్ కనీస వేతనాలను 1948 మినిమం వేతనాల చట్టంలోని డాక్టర్ ఐక్రాయిడ్ ఫార్ములా ప్రకారం లెక్కించాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ ఫార్ములా ప్రకారం క్రింది ఐదు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కోసం వేతనాలను లెక్కించి, తదుపరి బోర్డు సమావేశంలో వాటిని పరిశీలించనున్నారు. ఇతర రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ గెజిట్ల ఆధారంగా ఉన్నత వర్గాల వేతనాల వెయిటేజ్ అంశాన్ని కూడా భవిష్యత్‌లో చర్చించనున్నట్లు తెలియజేశారు.

## 14లోపు రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జే. రంగారెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 14 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి !!జే.రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ , పార్శి) చెంది!!న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, ధృవీకరణ పత్రాలతో ఆన్‌లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.

## వికలాంగుడికి మోటార్ సైకిల్ అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట సుద్దాల గ్రామానికి చెందిన నిరుపేద వికలాంగుడు బాదినేని శ్రీనివాస్‌కు మూడు చక్రాల మోటార్ సైకిల్‌ను మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ సోమవారం అందజేశారు. నిరుపేద వికలాంగుడు బాదినేని శ్రీనివాస్‌కు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. కష్టపడి కూతుళ్లకు పెళ్లిళ్లు చేసి, జీవనోపాధి రిత్యా టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ఆయన ఇబ్బందిని తెలుసుకున్న శ్రీకుమార్ మూడు చక్రాల మోటార్ సైకిల్ అందించారు. నిరుపేద వికలాంగుడు బాదినేని శ్రీనివాస్‌కు, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ కుమార్‌కు నిరుపేద వికలాంగుడు బాదినేని శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యాంగ విలువలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత

**- రేచపల్లి లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర**

**- రేచపల్లి ని దత్తత గ్రామంగా తీసుకుంటున్నా**

**-మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాతవార్త:

రాజ్యాంగ విలువలను గౌరవించడం ప్రతి






పౌరుడి బాధ్యత అని మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి పేర్కొన్నారుమండలం లో ని రేచపల్లి గ్రామం లో. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర చేపట్టారు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి. పాల్గొన్నారు రేచపల్లి గ్రామం లో నీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం గ్రామం లో పాదయాత్ర చేశారు , అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి అహింసయుత స్థాపించింది మహాత్మా గాంధీ అని అన్నారు, నిరుపేద వర్గాల హక్కులకు సంబంధించి, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి అమలుకు తీసుకువచ్చారు అన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయబడాలంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆలోచన అన్నారుదళితులకు గిరిజనులకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీది ఒకటే నిబద్ధత రాజ్యాంగాన్ని గౌరవించడం మన నిబద్ధత రాజ్యాంగ విలువలను గౌరవించడం మననిబద్ధత రాజ్యాంగాన్ని గౌరవించినప్పుడు మాత్రమే నైతిక విలువలను గౌరవించబడతాం అని. అన్నారు బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడు అని కొనియాడారు ప్రజా పంపిణీ వ్యవస్థ నిరుపేద వర్గాలకు నిత్యావసర వస్తువులు ప్రభుత్వపరంగా పంపిణీ కార్యక్రమం దేశంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని అందరికీ ఉన్నది కానీ సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అని అన్నారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారుగతంలో ఎన్టీ రామారావు గారు రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రారంభించారువైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రారంభించారు అని అన్నారు ఈ ఆలోచన ఈ రోజు రూపకల్పన చేసింది కాదు ఆరు మాసాల క్రితమే చేసింది అని అన్నారుఈ సన్న బియ్యాన్ని సేకరణ అనేది ప్రభుత్వానికి ఏ విధంగా అనేది ఆలోచించి సన్నరకం వరి ధాన్యానికి క్వింటాలు 500 రూపాయలు బోనస్ కల్పించాలని భావించాము ఈ సన్న రకానికి కల్పించడం ఖరీఫ్ లో ఆరంభించాం ఎన్ఏప అన్నారుఅందరూ ఆశ్చర్యపోయారు కేవలం ప్రోత్సాహం సన్న రకానికి పరిమితి అవుతున్నారు అని గత ప్రభుత్వాలు కూడా ఆలోచన చేశాయి కానీ అమలు చేపట్టలేకపోయాయి కానీ ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సన్న రకాన్ని ప్రోత్సహింప చేయాలని భావన తలంపుతోని క్వింటాల్కు 500 రూపాయలు ప్రోత్సాహం కల్పించబడే విధంగా కరీఫ్ పంటకు 1200 రూపాయల కోట్లు ప్రోత్సాహం కల్పించారు అని అన్నారుఈ సేకరించిన ధాన్యం ఈరోజు బియ్యం రూపాన పంపిణీ ఆరంభం చేశారు అని అన్నారు . గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు రైతాంగానికి రైతు భరోసా కల్పిస్తున్నాం ఎకర సంవత్సరానికి 12,000 రూపాయలు పంటకు 6 వేలు నెలకు 1000 రూపాయలు వస్తున్నాయి అని అన్నారుభూమి లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబ్ కార్డ్ ఎనర్జిఎస్ ద్వారా 12,000 రూపాయలు నెలకు 1000 రూపాయలు రైతు కు రైతు కూలీలకు ప్రభుత్వం ద్వారా లభిస్తుంది అని అన్నారుమహిళా శక్తి ద్వారా ప్రతి మహిళకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది రేచపల్లి గ్రామాన్ని వారికి ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెలిపారుప్రతి పక్షంలో ఉన్న అధిక వచ్చా కాంగ్రెస్ పార్టీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర చేపడుతుంది ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి అహింసయుత స్థాపించింది మహాత్మా గాంధీ గారు నిరుపేద వర్గాల హక్కులకు సంబంధించి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి అమలుకు తీసుకువచ్చారు అని అన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయబడాలంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆలోచన దళితులకు గిరిజనులకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీది ఒకటే నిబద్ధత రాజ్యాంగాన్ని గౌరవించడం మన నిబద్ధత రాజ్యాంగ విలువలను గౌరవించడం మననిబద్ధత రాజ్యాంగాన్ని గౌరవించినప్పుడు మాత్రమే నైతిక విలువలను గౌరవించబడతాయన్నారు. రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించే ప్రయత్నం చేసేవారు ఎవరైనా కాంగ్రెస్ పార్టీ కాదన్నారుబాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ గారు గొప్ప మహనీయుడు అదే ఈ రోజు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అని అన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ్ర రామచంద్ర రెడ్డి , మాజీ ఎంపీపీ. మనర్తి రమేష్,మాజీ జడ్పీటీసీ సభ్యురాలు సరళ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇబ్రహీం, భూక్యా లావణ్య , నాయకులు జితేందర్ యాదవ్ , పొల్సని నవీన్ , ఉరుమల్ల లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బొడ్డుగ తిరుపతి రెడ్డి,ఆకుల రాజిరెడ్డి,ఆనంద్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, శుభాస్ , ఆసాది రాజన్న, నరసింహ రెడ్డి,ప్రసాద్ గౌడ్, గోపి రాజిరెడ్డి , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బెరం రాజేష్, రఘువీర్, గుండా మధు,స్వామి రెడ్డి, హరీష్,సతీష్,బేర మహేష్,బాస మల్లన్న,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ హైస్కూల్లో అభినందన సభ

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆసియాలోని అతిపెద్ద ఒలంపియాడ్ ఎస్ఓఎఫ్ నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ నేషనల్ సైన్సు ఒలంపియాడ్ లో మెడల్ ఆఫ్ డిస్టింక్షన్ గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించిన విద్యార్థులకు పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ పోటీ పరీక్షల్లో మొత్తము 457 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరైన విద్యార్థులలో 306 మంది విద్యార్థిని విద్యార్థులు లెవెల్ టూ కు ఎంపికయ్యారు. లెవెల్ వన్ లో ఎన్ఎస్ఓ నుండి గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ కి 103 మంది. మెడల్ ఆఫ్ డిస్టెన్స్ కు 51 మంది ఎంపికైనారు. ఐఎంఒ నుండి గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ కు 164 మంది ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ గోల్డ్ మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల సిఆర్పి మల్లయ్య మంథని మండల ట్రస్మా అధ్యక్షులు అశోకన్ , స్టేట్ రిసోర్స్ పర్సన్ గిట్ల భరత్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఇటీవల డీఎస్సీలో ఫిజికల్ సైన్స్ లో మండల టాపర్ గా నిలిచిన శీలం దేవేందర్ రెడ్డిని పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి శాలువాతో సన్మానించారు. సి ఆర్ పి మల్లయ్య మాట్లాడుతూ కాకతీయ పాఠశాలలో పాఠశాల స్థాయి నుండి ఐఐటి వంటి పోటీ పరీక్షలకు ముందస్తుగానే విద్యార్థినీ విద్యార్థులను సిద్ధం చేయడం అభినందనీయమని ప్రశంసించారు. మారుమూల ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు కూడా ఇలాంటి పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించి ముందస్తుగా సంసిద్ధులను చేయడం పాఠశాలకే గర్వకారణమని భరత్ రెడ్డి అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి సార్ మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో విద్యానందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు.

# కమ్యూనిస్టు యోదుడు నర్సయ్య మృతి పలువురి నాయకుల ఘన నివాళి

నల్లబెల్లి, ఏప్రిల్ 7. ప్రభాతవార్త

కురు వృద్దుడు సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ అనుచరుడు నల్లబెల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండాల నర్సయ్య(96) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆ మృతుని కుటుంబాన్ని వివిధ పార్టీల నాయకులు, రాజకీయ ఉద్దండులు పరామర్శించి ఘన నివాళి అర్పించారు.

# మంథని వార్త



## వోపా ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మంథని రూరల్ ప్రభాతవార్త:



విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ ప్రొఫెషనల్ వోపా ఆధ్వర్యంలో సోమవారం మంథని పట్టణం లోనీ గాంధీ చౌక్ లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వోపా సంఘం నాయకులు తంగళ్లపల్లి మధుకర్, కొమురోజు శ్రీనివాస్, ముల్కల రాజశేఖర్, కండక్టర్ సత్యనారాయణ, దశరథం, పురుషోత్తం, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు విజయకుమార్, సభ్యులు వంగల తిరుమలేష్, కొమురోజు వేణు, మూగల సత్యనారాయణ, ప్రకాష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పాత్రలు విద్యార్థులు మోయాల్సిందేనా

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలురు లో విద్యార్థులు నిత్యం మధ్యాహ్న భోజనానికి వంటలు చేసిన బరువైన వంట పాత్రలను మోస్తూ ఉన్నారు అంతేకాకుండా విద్యార్థులతో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన వంట సామాగ్రి పాత్రలు ట్రాలీ ఆటోలో రాగా ఉపాధ్యాయులు విద్యార్థులచే ఆ పాత్రలను మోయించడం వంటి దృశ్యాలు పాఠశాలలో నిత్యం జరుగుతూ ఉన్నాయి గతంలో కూడా పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారం బరువైన రాళ్లు తీయించడం వంటి వెట్టి చాకిరి పనులు చేయించవద్దు అని ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకుని వెళ్లిన కూడా ప్రధాన ఉపాధ్యాయుడు ఉపాధ్యాయులలో మార్పు రాకపోవడం చాలా బాధాకరమని సోమవారం మంథని మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ సమావేశానికి పెద్దపల్లి డిఇఓ తో పాటు విద్యాశాఖ అధికారులు హాజరవుతున్నారు అనే విషయం తెలిసి కూడా ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు ఏమాత్రం జంకు లేకుండా విద్యార్థులచే మధ్యాహ్న భోజన పాత్రలు మధ్యాహ్న భోజన అవసర నిమిత్తం వచ్చిన నూతన సామాగ్రిని పసిపిల్లలైన విద్యార్థులచే ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు దగ్గర ఉండి విద్యార్థులచే వెట్టి చాకిరి చేయించడాన్ని అటుగా వెళుతున్న కొందరు విద్యార్థుల తల్లిదండ్రులను ఆవేదనకు గురి చేశారు ఇట్టి విషయాన్ని ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే విద్యార్థుల పనులు విద్యార్థులే చేసుకోవాలి లేకుంటే మరి వారికోసం ఎవరు వచ్చి చేస్తారు అని సమాధానం చెప్పడం చాలా బాధాకరమని రాజుల వలె ఉపాధ్యాయులు దగ్గరగా ఉండి బానిసలు వలే విద్యార్థులచే వెట్టి చాకిరి చేయించడం చాలా బాధాకరమని అంతేకాకుండా పాఠాలు నేర్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులతో ఇలాంటి పనులు చేయించడం సరైన విధానం కాదని పిల్లలు విద్యను అభ్యసించడానికి వస్తున్నారా పాఠశాలలో పనులు చేయడానికి వస్తున్నారా అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు మంథనిలోని ప్రతి పాఠశాలలో ఇదే పరిస్థితి కనబడుతుందని ఇంత జరిగితే విద్యా కమిటీలు ఏం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇంచార్జి మండల విద్యాధికారి పర్యవేక్షణ లేకనే పలు పాఠశాలల్లో విద్యార్థులు వెట్టి చాకిరికి గురవుతున్నారని తిరిగి ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే జిల్లా మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

# సమాజంలో జ్ఞానవంతులను చేయటమే భీమ్ దీక్ష

**చిర్ర దిలీప్**
**గొల్లపల్లి ప్రభాతవార్త:**



సమాజం లో జ్ఞానవంతులను తయారు చేయటమే భీమ్ దీక్ష ఉద్దేశ్యం అని సమాజ హితం కోసమే దీక్ష స్వీకరించానని చిర్ర దిలీప్ పేర్కొన్నారు. గొల్లపెల్లి మండల కేంద్రం లో ని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వాదులు, బహుజన వాదులు కందువా వేసి ప్రమాణ స్వీకారం చేసి కందువా వేసి భీమ్ దీక్ష దారన చేశారు. ఈ సందర్భంగా బహుజన వాదులు మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ భావజాలన్ని, ఆశయాలను ఆచరించి వాటిని సమాజానికి వ్యాపింప చేయాలనే ధృడమైన సంకల్పంతో ఈ దీక్ష డా"అంబేద్కర్ జయంతి రోజున విరమింప చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బహుజన వాదులు నక్క విజయ్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, నల్ల శ్యామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెరిపోతుల కొమురయ్య, మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, మాజీ సర్పంచ్ బొల్లె గంగారాం, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ్రా తిరుపతి, చౌటపెల్లి తిరుపతి, బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు తాండ్ర కిరణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, గొర్రె జాకబ్, రత్నం, గురిజెల బుచ్చిరెడ్డి, చెవులమద్ది రమేష్, కలకోట సత్యం, సూరమళ్ళ సతీష్, గొల్లపెల్లి రాజకుమార్, నరేష్, బాలె అశోక్, తడగొండ విజయ్ కుమార్, గంగాధర మధు, భోజనపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## అర్హులకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏఎంసి చైర్మన్

**ధర్మారం ప్రభాతవార్త:**



ధర్మారం మండలంలోని రామయ్యపల్లె గ్రామంలో ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు కోటా మహేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయనున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఉచిత సన్న బియ్యం పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతోనే ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి, ఖిలావనపర్తి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ పోలు దాసరి సంతోష్, తాజా మాజీ ఉపసర్పంచ్ పంజాల లత శ్రీనివాస్, దొంగతుర్తి మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్వాల రాజేశం, లైశెట్టి రాములు, సముద్రాల మల్లయ్య, మార్క తిరుపతి, ఇంఛార్జి డీలర్ తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నీటిని వృధా చేయకండి ప్రజలకు గ్రామపంచాయతీ విజ్ఞప్తి

**బుగ్గారం ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలో మంచి నీటి సరఫరా గురించి సమస్త గ్రామ ప్రజలకు తెలియజునది ఏమనగా ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్, బోర్ వెల్ ద్వారా, ఓపెన్ వెల్ ద్వారా మంచి నీటి సరఫరా అనేది ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు సరఫరా చేయడం జరుగుతుంది. మళ్ళీ సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు మంచి నీటి సరఫరా చేయబడుతుంది. కావున బుగ్గారం గ్రామ ప్రజల కు ఇట్టి సమయంలో మంచి నీరు ను తీసుకోగలరు వాడుకోగలరని మనవి నీరు ను వృథా చేయకూడదు అని ప్రజలకు తెలియజేస్తున్నాము... మిగతా సమయం లో ఎమర్జెన్సీ నిమిత్తం నీరు సరఫరా కావాలంటే గ్రామ పంచాయతీ అనుమతి తో ఇవ్వబడును. గ్రామ ప్రజలు ఎవరు అయ్యిన బోర్ వెల్ స్టార్టర్, మోటార్స్ డ్యామేజ్ , పైప్ లైన్ డ్యామేజ్ చేసిన చో వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కావున సమస్త గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కి సహకరించగలరు.

## టిజి శాక్స్ ఉద్యోగుల లెటర్ క్యాంపెయిన్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఉద్యోగులకు అన్యాయం చేస్తున్న డిపార్ట్మెంట్‌పై సిఎం రేవంత్ రెడ్డికి విన్నవిస్తూ గోదావరిఖనిలోని ఆర్ట్ సెంటర్‌లో టిజి శాక్స్ ఉద్యోగులు సోమవారం లెటర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరం వారు మాట్లాడుతూ నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మార్గదర్శకాలు పాటించకుండా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా రెండు రోజులు పని దినాలను తగ్గించి రెండు రోజుల గ్యాప్ తర్వాత అంటే ఏప్రిల్ 02, 2025 నుంచి మార్చి 30, 2026 వరకు ఉద్యోగులకు అగ్రిమెంటల్ లెటర్స్ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డిపార్ట్మెంట్ మధ్యలో రెండు రోజుల పనిదినాలు తప్పించి ఇవ్వడం ద్వారా ఉద్యోగుల సర్వీస్ పాయింట్లు పోయేలాగా చేస్తుందని అన్నారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డిపార్ట్మెంట్ ఇన్ని సంవత్సరాలుగా లేని ఈ సంవత్సరం కొత్తగా రూల్ పెట్టి ఉద్యోగులకు అన్యాయం చేస్తుందని టిజి శాక్స్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యల పరిష్కరించాలని ఈ సందర్భంగా సిఎంకు ఈ లెటర్ క్యాంప్ ద్వారా విన్నవించినట్లు తెలిపారు.

## మద్యం తాగి వాహనాలునడిపితే చర్యలు తప్పవు

**నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ రమణమూర్తి తెలిపారు. సోమవారం వాహనాల తనిఖీల్లో భాగంగా నెక్కొండ మండలం అమీన్‌పేట గ్రామానికి చెందిన మాలోతు దేవేందర్, నరసంపేట కుమ్మరి కుంటకు చెందిన చతరసి సురేష్ అనే వ్యక్తులపై కేసు నమోదు కోర్టులో హాజరు పరిచి మూడు రోజుల జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమాన విధించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే ముందు తగిన భద్రత చర్యలను పాటిస్తూ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్, హెల్మెట్, సీటుబెల్టు ధరించాలన్నారు.

## బిటి రణదివే 35వ వర్ధంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదివే 35వ వర్ధంతి సందర్భంగా ఎన్టీపీసీ సిఐటియు ఆఫీస్‌లో బిటి రణదివే చిత్ర పటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య పోరాటాల సారథి బిటి రణదివే అని, బిటి రణదివే పిన్ని వయసులోనే స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ, విద్యలో కూడా చాలా ముందుండే వారని, ఎమ్మెస్సీలో గోల్డ్ మెడల్ సాధించారని, స్వాతంత్ర పోరాటంలోనే కార్మిక నాయకుడిగా ఎదుగుతూ కార్మిక సంఘాన్ని స్థాపించారని అన్నారు. స్వతంత్ర అనంతరం 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఏర్పడ్డప్పుడు సిఐటియు అధ్యక్షుడిగా నియమించబడ్డారని, కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి అనేక సమ్మె, పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. కార్మిక రాజ్య స్థాపన లక్ష్యంగా శ్రమ దోపిడి, సామాజిక అణచివేతలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను ముందుకు తీసుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, ఎన్.శంకర్, కే.రాజ్ కుమార్, టి.మల్లేష్, డి.శ్రీనివాస్, గుంటి నాగభూషణం, లక్ష్మయ్య, ఎం.సంపత్ తదితరులున్నారు.

## జిల్లా ప్రజలకు నిరంతర విద్యుత్ అందిస్తాం

**-ఎస్ ఈ సాలియ నాయక్**
**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



వేసవికాలంలో జగిత్యాల జిల్లా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ కృషి చేస్తుందని జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ ఈ సాలియా నాయక్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని టౌన్2 సెక్షన్ పరిధిలోని విద్యానగర్ రామాలయం ఎదురుగా డిటి ఆర్ 21 కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ 100 కెవిఏ నుండి 160 కెవిఏ లోడ్ గా అప్ గ్రేడ్ చేసిన నేపథ్యంలో ఎస్ ఈ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం అధిక లోడ్ వాడుతున్న నేపథ్యంలో లోడును అధికమించేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లావ్యాప్తంగా కూడా ట్రాన్స్ఫార్మర్లను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఈలు రాజిరెడ్డి, గంగారాం, రవీందర్, ఏడీఈ జవహర్ లాల్, ఏఈ సంతోష్ కుమార్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గం నియామకం

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నంచర్ల గ్రామానికి చెందిన బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ గా మద్దులపల్లి గ్రామానికి చెందిన సురకంటి సత్తిరెడ్డి నియమితులయ్యారు, డైరెక్టర్లుగా ఆడప తిరుపతి, అజ్మీరా అంజనాయక్, లింగంపల్లి మహేష్, సంకిటి శ్రీకాంత్ రెడ్డి, చాట్ల విజయభాస్కర్, తౌటు లావణ్య, దేశెట్టి లక్ష్మీనరాజం, శ్రీరామ్ అంజయ్య, బాలసాని శ్రీనివాస్, మన్నె గంగరాజం, చెట్ల కిషన్, మేకల మల్లయ్య , నందగిరి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, పెగడపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డైరెక్టర్లుగా నియమితులయ్యారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపాల్ రఘునందన్ రావు ఈ నెల 4 న ఉత్తర్వులు జారీ చేశారు.

## కరాటే ఆత్మస్థయిర్యాన్ని పెంపొందిస్తుంది

**దుగ్గొండి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

కరాటే ఆత్మస్థయిర్యాన్ని పెంపొందిస్తుందని స్పార్క్ టెక్నో పాఠశాల చైర్మన్ పోతరాజు రవి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పాఠశాలలో వివిధ కరాటే బెల్టులు విద్యార్థులు పొందగా ఘనంగా సనానమనించారు. తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ స్పార్క్ టెక్నో స్కూల్ విద్యార్థులు జూరి చీఫ్ ఆడిటర్ వరల్డ్ రికార్డు సీపీ అశోక్‌కుమార్ కన్వీనర్ మాస్టర్ ఎండి.యాకుబ్‌పాషా వరంగల్ ఏవీవీ కళాశాల ఆవరణంలో నిర్వహించగా సీపీ వరంగల్ సన్ ప్రీత్‌సింగ్ పోతరాజు త్రిషిక, సాయి, అరవింద్, గణపతి, సాయి, శివ, చరణ్, చాంద్ కటాస్ ఈవెంట్ విభాగంలో ప్రతిభ కనబర్చిరు. పోతరాజు త్రిషిక ప్రతిభ కనబర్చి సీపీ సన్ ప్రీత్‌సింగ్ సీపీ అశోక్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోతరాజు అనిత, కరాటే మాస్టర్ దిడ్డె కుమారస్వామి పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:



జిల్లాలో పనిచేస్తున్న సుమారు 2700 పారిశుధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. మరణించిన ఇద్దరు పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ చెక్కులు పంపిణీ చేశారు. ఇల్లందకుంట మండలం మల్యాల కు చెందిన గురుకొండ రాజబాబు, శ్రీరాముల పల్లెకు చెందిన తిరుపతి మరణించగా వారి కుటుంబ సభ్యులకు పి.ఎం.జె.జె.బి.వై పథకం ద్వారా మంజూరైన రూ.రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఎందుకు సంబంధించిన ప్రీమియం గత ఏడాది జిల్లా యంత్రాంగమే చెల్లించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లా యంత్రాంగం తరపున జిల్లాలోని సుమారు 2700 మంది పారిశుధ్య కార్మికులకు బీమా ప్రీమియం చెల్లించామని గుర్తు చేశారు. కార్మికుల నుండి ఒక్క రూపాయీ తీసుకోకుండా సుమారు పది లక్షల రూపాయల వరకు బీమా చెల్లి ప్రీమియం చెల్లించిందని అన్నారు. వివిధ కారణాలవల్ల కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ ఏడాది కూడా కార్మికులందరికీ బీమా ప్రీమియం జిల్లా యంత్రాంగం ద్వారానే చెల్లించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు నిర్వహించి కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, అందరికీ హెల్త్ కార్డులు అందజేయాలని అన్నారు. గతంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపుల ద్వారా కొందరు పారిశుధ్య కార్మికుల్లో టీబీ వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తున్నామని, న్యూట్రిషన్ కిట్టు తో పాటు ప్రతి నెలా వేయి రూపాయలు అందజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్మికులకు రూ.20 లక్షల బీమా ప్రీమియం చెల్లించిన మున్సిపల్ కమిషనర్ ఆయూబ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ ౖ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎల్డీఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి,శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-అంగన్వాడి కేంద్రాల్లో చదివే విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ప్రారంభం**
**-ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో తనిఖీ..**

తంగళ్లపల్లి,ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాల్లో చదివే ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బ్లైండ్ నెస్ ప్రివెన్షన్ వీక్ అందత్వ నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని 06 నెలల నుంచి 06 ఏండ్లలోపు పిల్లలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని తంగళ్లపల్లి మండలంలోని బస్వాపూర్ లో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఏమైనా లోపాలు గుర్తించిన పిల్లలకు మందులు అందజేయాలని సూచించారు. ఎక్కువ ఇబ్బంది పడే విద్యార్థులకు ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం అందించాలని తెలిపారు. ..రిజిస్టర్ల పరిశీలన..తంగళ్లపల్లి మండలంలోని బస్వాపూర్ లోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, పాఠాలు బోధిస్తున్న తీరు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ౖరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, వైద్యులు నయీమాజహా, సంపత్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 31వ డివిజన్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 31వ డివిజన్ శివాజీనగర్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేయాలని సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. గోదావరిఖని పట్టణ కాంగ్రెస్



అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, 0కాలువ లింగస్వామి, రామాలయ కమిటీ ౖచెర్మన్ గట్ల రమేష్, అడ్డాల స్వరూప రామస్వామి, ముస్తఫా, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, సుతారి లక్ష్మణ్ బాబు, గడ్డం శేఖర్, డివిజన్ అధ్యక్షులు యాకూబ్, మిట్ట తిరుపతి, బొంతల లచ్చన్న, చొప్పరి శ్రీనివాస్,కల్వల అరుణ్, బాబు జానీ, గడ్డం వెంకటేశ్వర్లు, రాజు, పూసాల రాజేష్, శ్రావణ్, అరుణ్, మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ తదితరులున్నారు.

# కాషాయమైన జగిత్యాల

**-ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణం కాషాయమయమైంది. దీక్ష స్వాములు, మహిళలు, యువకుల కేరింతలు నృత్యాల మధ్య జై శ్రీరామ్ నినాదాలు మార్మో గాయి. హిందూ ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని శ్రీ శ్రీ కొత్తకోట శివానంద చార్య స్వామీజీ పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మానికి అడుగడుగున పొంచి ఉన్న ముప్పును గమనిస్తూ హిందూ బంధువులు ఐక్యంగా ఎదుర్కోవాలని కోరారు. దేవాలయ పరిరక్షణ, గో సంరక్షణ, సంస్కృతి పరిరక్షణ ధ్యేయంగా ముందుకు కదలాలని కోరారు. జగిత్యాల పట్టణంలోని మడేలేశ్వర స్వామి దేవాలయం వద్దగల హనుమాన్ విగ్రహం కు పూజలు నిర్వహించిన అనంతరం బయలుదేరిన శోభాయాత్ర తీన్ ఖనీ చౌరస్తా, టవర్ సర్కిల్, తహసిల్ చౌరస్తా నుండి జంబి గద్దె హనుమాన్ దేవాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలోతెలంగాణ ప్రాంత ధర్మచార్య శ్రీశ్రీ కొత్తకోట శివానంద స్వామి జీ. ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్‌డాక్టర్ భీమనాతిని శంకర్, వద్దిపర్తి సంతోషాచార్య, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, పట్టణ అధ్యక్షులు అరుణ్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత,బిజెపి సీనియర్ నాయకులు ఏసీఎస్ రాజు, లక్ష్మి ౖ, సీపెల్లి రవీందర్, సుధాకర్, శ్రీనివాస్, కొక్కు గంగాధర్, సంతోష్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై మొదటి విజేతగా పెద్దపల్లి పోలీస్ టీం వారికి 50వేల రూపాయలు, ట్రోఫీ, రెండో బహుమతిగా వెటర్నరీ డాక్టర్స్ టీం వారికి 25వేలు, రన్నర్ ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ౖలెఫ్ లో బిజీగా ఉండే ఉద్యోగులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచన అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఐఎంఎ ప్రతినిధులను అభినందించారు. ఉద్యోగ విధి నిర్వహణకు ఆటంకం కలగకుండా నాలుగు ఆదివారాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. 10 సంవత్సరాలకు ఒక ట్రెండ్ చేంజ్ అవుతుందని, ప్రస్తుతం బ్యాట్స్ మెన్ కు అనుకూలంగా మారిందని తెలిపారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని రన్నర్ అప్ గా నిలిచిన అగ్రి వెటర్నరీ టీం రాబోయే పోటీలలో విన్నర్ అఫ్ గా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. పోలీసులు ఉద్యోగరీత్యా ఫిట్నెస్ గా ఉంటారని, వారు విన్నర్ అప్‌గా నిలవడంలో ఆశ్చర్యమేమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎస్ఐలు బుద్దే మల్లేష్, బసంత్ నగర్ ఎస్ఐ స్వామి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, డిఎఓ ఆదిరెడ్డి, ఎడిఎ శ్రీనాథ్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రేగల్ల రమాకాంత్, కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, బారశిక్షణ అధ్యక్షులు లకిడి భాస్కర్, సంపత్ రావు, బొంకూరి బాబ్జి తదితరులున్నారు.